- మూడేళ్లకు తొలగింపు నిబంధన రద్దు
- ఉద్యోగ భద్రత హామీ నెరవేర్చిన ప్రభుత్వం
- జిల్లాలో 1033 మంది వీవోఏలకు ప్రయోజనం
- ఆ కుటుంబాల్లో ముందస్తు దీపావళి సంబరం


సమావేశంలో పాల్గొన్న వీవోఏలు

వీవోఏలకు శుభవార్త

నరసరావుపేట రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పనుల భారం ఉన్నా.. ఉద్యోగ భద్రత లేక ఆందోళనలో ఉన్న గ్రామ సంఘాల సహాయకుల (వీవోఏ)కు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. దీంతో వీవోఏ కుటుంబాల్లో ముందస్తు దీపావళి సంబరం నెలకొంది. వీవోఏలపై కత్తిలా వేలాడుతున్న మూడేళ్లకు తొలగింపు నిబంధనను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలగించారు. వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ చట్టాన్ని మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో జిల్లాలోని 1033 మందికి ప్రయోజనం కలగింది. వీవోఏలను తొలగించే అధికారాన్ని ఏపీఎంల పరిధి నుంచి పీడీకి బదలాయించారు. అలాగే వారికి 5జీ నెట్‌వర్క్‌తో పనిచేసే మొబైల్‌ఫోన్లు అందించనున్నారు. పల్లెలు, పట్టణాల్లో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటుగా డ్వాక్రా సంఘాల రికార్డులు, స్వయం సహాయక సమావేశాల నిర్వహణ, 100 శాతం రుణాల వసూళ్ల తదితర పనుల బాధ్యత వీవోఏలదే. 2005లో కమ్యూనిటీ యాక్టివిస్ట్(సీఏ)గా విధుల్లోకి చేరిన వీరికి నెలకు రూ.250 వేతనం ఉండేది. 2014లో వేతనాన్ని రూ.2000లకు పెంచారు. తర్వాత అది క్రమంగా పెరుగుతూ ప్రస్తుతం రూ.8 వేలకు చేరింది.

వైసీపీ హయాంలో వేధింపులు

గత వైసీపీ ప్రభుత్వం వీవోఏలపై వేధింపుల పర్వం కొనసాగింది. టీడీపీకి అండగా ఉన్నారనే అభియోగంతో వారిని తొలగించడానికి మూడేళ్ల విధుల్లో ఉంటే తొలగించే నిబంధనను చట్టంగా మార్చి ఉద్యోగ భద్రత లేకుండా చేసింది. వీరిని విధుల నుంచి అకారణంగా తొలగించే బాధ్యతను గత ప్రభుత్వం వెలుగు ఏపీఎంలకు అప్పగించింది. అప్పట్లో మూడేళ్ల నిబంధనను తొల గించాలని వీవో ఏలు ఆందోళన చేసినా పట్టించుకోలేదు. ఈ దశలో గత ఎన్నికల ప్రచారంలో ఉద్యోగ భద్రతపై కూటమి నేతలు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీని నెరవేర్చడంతో వీవోఏలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉత్సాహంగా పనిచేస్తాం..




మూడేళ్ల కాల పరిమితిని రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సంతోషదాయకంగా ఉంది. మహిళలకు చంద్రబాబు ఎప్పుడూ అండగా ఉంటారు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే చంద్రబాబు లక్ష్యం. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు మరింత చేరువయ్యేలా ఉత్సాహంగా పనిచేస్తాం.

\- ఝాన్సీ, భూలక్ష్మి


మార్కెట్‌యార్డులో బర్లీ పొగాకు కొనుగోళ్లు (పాత చిత్రం)

బర్లీకి గడువు పెంపు

రూ.128 కోట్లు మిగులు

మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం రూ.273 కోట్లు కేటాయించింది. మార్క్‌ఫెడ్ గణాంకాల ప్రకారం ఇప్పటి వరకు రూ.145 కోట్ల విలువైన బర్లీ పొగాకును మాత్రమే కొనుగోలు చేశారు. అంటే కేటాయించిన నిధుల్లో ఇంకా రూ.128 కోట్లు మిగులు ఉన్నట్లు సమాచారం. ఈ నెల 25తో కొనుగోళ్లకు తెరపడనుంది. ప్రస్తుతం ఉన్న మూడు కేంద్రాల్లో గడువు ముగిసే నాటికి గరిష్ఠంగా ఇంకో రెండు వేల క్వింటాళ్ల బర్లీ సేకరణ జరగొచ్చని అంచనా. కేటాయించిన నిధుల్లో భారీగా మిగులుపై మార్క్‌ఫెడ్ నుంచి పొంతన లేని సమాధానాలు వస్తున్నాయి.

(చిలకలూరిపేట, ఆంధ్రజ్యోతి)

కొనుగోళ్లు లేక ఆందోళనలో ఉన్న బర్లీ రైతులకు ఉపశమనం కలిగిస్తూ మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం జూన్ నుంచి కొనుగోళ్లు చేపట్టింది. సెప్టెంబరు నెలాఖరుతో బర్లీ కొనుగోళ్లు నిలిపివేస్తామని ప్రభుత్వం తొలుత ప్రకటించింది. అయితే రైతుల వద్ద ఇంకా భారీగా నిల్వలు ఉన్నాయి. మార్క్‌ఫెడ్ నివేదికల ఆధారంగా అక్టోబరు 15 వరకు కొనుగోళ్లు జరుగుతాయని ప్రభుత్వం ప్రకటించింది. ఆ గడువు కూడా ముగిసింది. అయినా ఇంకా నిల్వలు భారీగా ఉండటంతో బర్లీ రైతుల కోసం రెండోసారి పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది. ఈ నెల 25 వరకు బర్లీ పొగాకును కొనుగోలు చేయడానికి షెడ్యూల్ ఇచ్చినట్లు మార్క్‌ఫెడ్ ప్రకటించింది. అయితే బాపట్ల జిల్లాలో బర్లీ నిల్వలు అధికంగా ఉండగా ఆ తర్వాతి స్థానాల్లో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఉన్నాయి. ప్రస్తుతం మూడు కేంద్రాల్లో మాత్రమే బర్లీ పొగాకు సేకరణ జరుగుతుంది. క్షేత్రస్థాయిలో రైతుల వద్ద ఇంకా దాదాపు 50,000 క్వింటాళ్ల వరకు బర్లీ నిల్వలు ఉన్నట్లు సమాచారం.

- ఈ నెల 25 వరకు కొనుగోళ్లు
- మూడు కేంద్రాల్లో కొనసాగుతున్న సేకరణ
- ఇంకా రైతుల వద్ద దాదాపు 50,000 క్వింటాళ్లు

ప్రతిబంధకంగా నిల్వ సమస్య

నాలుగు జిల్లాల పరిధిలో పెద్దఎత్తున కేంద్రాలను ఏర్పాటు చేసి నాలుగు నెలల నుంచి మార్క్‌ఫెడ్ రైతుల నుంచి బర్లీ పొగాకును కొనుగోలు చేసింది. ఇప్పటికే బాపట్ల జిల్లాతో పాటు పొరుగు జిల్లాల్లో కూడా ఖాళీగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు గోడౌన్‌లన్నింటిని బర్లీ పొగాకు నిల్వల కోసం మార్క్‌ఫెడ్ తీసుకుంది. అయితే ప్రస్తుతం ఎక్కడ కూడా బర్లీ నిల్వల కోసం గోదాములు అందు బాటులో లేవు. అయితే ఆ పొగాకు నిల్వలకు గిడ్డంగుల లభ్యత ప్రతిబంధకంగా మారింది. దీంతో కొనుగోలు కేంద్రాలను తగ్గించారు. దీంతో కొనుగోళ్లు మందగించడం.. అదే సమయంలో గడువు కూడా ముగిసింది. అయితే రైతుల అభ్యర్థనల మేరకు ఇప్పటికే రెండు సార్లు కొనుగోళ్లకు సం బంధించి గడువు పెంచారు.

2,11,000 క్వింటాళ్ల సేకరణ

ఇప్పటి వరకు నాలుగు జిల్లాల పరిధిలో 2,11,000 క్వింటాళ్ల పొగాకును మార్క్‌ఫెడ్ సేకరించింది. ఇందులో బాపట్ల జిల్లా వాటా 1,42,500 క్వింటాళ్లు ఉండగా, గుంటూరు జిల్లాలో 32,500, పల్నాడు జిల్లాలో 23,000, ప్రకాశం జిల్లాలో 13,000 క్వింటాళ్లను కొనుగోలు చేసింది. ఇప్పటికే రైతుల ఖాతాల్లో రూ.93 కోట్లు జమయ్యాయి. ఇంకా రూ.52 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది.

నాణ్యమైన మద్యానికి.. సురక్షయాప్

- ఇక కల్తీ మద్యం నివారణ సులభతరం
- డీసీ డాక్టర్ శ్రీనివాస్

నరసరావుపేట లీగల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): నాణ్యమైన మద్యం కోసం కొనుగోలుదారులు సురక్షయాప్‌ను వినియోగించుకోవాలని ఎక్సైజ్ డీసీ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఈఎస్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్తీ మద్యం నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ సురక్ష పేరుతో కన్స్యూమర్, రిటైలర్ల కోసం ప్రత్యేకంగా రెండు యాప్‌లను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ యాప్‌లను ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకుని మద్యం సీసాపై స్కాన్ చేస్తే సదరు మద్యం సీసాకు సంబంధించిన సమగ్ర వివరాలు అందులో కనిపిస్తాయన్నారు. దీనివల్ల సదరు మద్యం అసలా, నకిలీదో పసిగట్టవచ్చన్నారు. గుంటూరు, పల్నాడులోని 16 ఎస్‌హెచ్‌వోల పరిధిలో అన్ని బార్లలో నకిలీ మద్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా ఎక్కడా నకిలీ మద్యం లభించలేదన్నారు. నకిలీ మద్యం ఆచూకీ తెలిస్తే ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో లేదంటే టోల్ ఫ్రీ నెంబర్ 14405లో సమాచారం ఇవ్వాలన్నారు. బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపుతున్నట్లు తెలిపారు. సారా రహితంగా జిల్లాను మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కల్తీ సారా అని దుష్ప్రచారం చేస్తే సదురు వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ ఈఎస్ మణికంఠ, ఎస్‌హెచ్‌వో కే సోమయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎక్సైజ్ డీసీ డాక్టర్ శ్రీనివాస్

జీఎస్టీ 2.0తో వాహన ధరలు తగ్గుదల

- 10 శాతం తగ్గిన స్పేర్‌పార్ట్స్, టైర్ల ధరలు
- ర్యాలీలో జిల్లా రవాణాశాఖాధికారి సంజీవకుమార్

నరసరావుపేట రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ 2.0తో వాహనాల ధరలు తగ్గాయని జిల్లా రవాణాశాఖాధికారి సంజీవకుమార్ తెలిపారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్‌పై గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి రవాణాశాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ జరిగింది. ర్యాలీని జేసీ ధనుంజయ్ గనోరే ప్రారంభించగా రామిరెడ్డిపేట, పల్నాడు బస్టాండు మీదుగా గుం టూరు రోడ్డు వరకు సాగింది. ఈ సందర్భంగా రవాణా శాఖాధికారి మాట్లాడుతూ ధరలు తగ్గడంతో పేదల సొంత వాహనం కొనుగోలు కల నెరవేరుతుందన్నారు. జీఎస్టీ 2.0తో మోటార్ సైకిళ్లు రూ.8 వేల నుంచి 15 వేల వరకు, మూడు చక్రాల ఆటోలు రూ.25 వేల నుంచి 40 వేల వరకు, 4 చక్రాల ఆటోలు రూ.80 వేల నుంచి 1.5 లక్షల వరకు, కార్లు రూ.70 వేల నుంచి 1.25 లక్షల వరకు ధరలు తగ్గాయ న్నారు. ఆటో మొబైల్ స్పేర్ పార్ట్స్, టైర్ల ధరలు పది శాతం తగ్గాయన్నారు. ఈ ర్యాలీలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ శివ నాగేశ్వరరావు, ఏఎంవీఐ సీహెచ్‌మనీషా, సిబ్బంది, వాహన యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.


నరసరావుపేట: జీఎస్టీ 2.0 ర్యాలీలో రవాణా శాఖ అధికారులు

దీపావళికి ప్రత్యేక రైళ్లు



గుంటూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండగకు స్వస్థలాలకు వచ్చి వెళ్లే ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రజా సంబంధాల అధికారి వినయ్ కాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 07497 తిరుపతి - సికింద్రాబాద్ స్పెషల్ ఈ నెల 17న రాత్రి 7.40కి బయలుదేరి అర్ధరాత్రి దాటాక 1.30కి తెనాలి, 2.20కి గుంటూరు, 3 గం టలకు సత్తెనపల్లి, 18న వేకువజామున 4 గంటలకు నడికుడి, ఉదయం 8.30కి సికింద్రాబాద్ చేరుకొంటుంది. 07213 విజయవాడ - సికింద్రాబాద్ స్పెషల్ ఈ నెల 17, 18 తేదీల్లో ఉదయం 6.25 గంటలకు బయలుదేరి 7.03కి మంగళగిరి, 7.30కి గుంటూరు, 8.18కి సత్తెనపల్లి, 8.48కి పిడుగురాళ్ల, 9.18కి నడికుడి, మధ్యాహ్నం 12.18కి చర్లపల్లి, ఒంటి గంటకు సికింద్రాబాద్ చేరుకొంటుంది. 07214 సికింద్రాబాద్ - విజయవాడ స్పెషల్ ఈ నెల 17, 18 తేదీల్లో సాయంత్రం 4 గంటలకు బయలుదేరి 4.18కి చర్లపల్లి, 6.28కి నడికుడి, 6.58కి పిడుగురాళ్ల, రాత్రి 7.28కి సత్తెనపల్లి, 8.25కి గుంటూరు, 8.58కి మంగళగిరి, 9.30కి విజయవాడకు చేరుకుంటుంది.

కొట్టేసింది రూ.కోట్లు.. రికవరీ సున్నా..



జిల్లా	దుర్వినియోగం (రూ.కోట్లలో)	రికవరీ
పల్నాడు	1.99	0.00
బాపట్ల	2.15	0.00
గుంటూరు	0.83	0.00
మొత్తం	4.97	0.00

- ఉపాధి పనుల్లో రూ.4.97 కోట్లు స్వాహా
- సామాజిక తనిఖీల్లో వెలుగు చూసిన వైనం
- అక్రమార్కులపై చర్యలు శూన్యం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

వలసలు తగ్గించి, పేదలకు నివసించే చోటే పని కల్పించాలన్న లక్ష్యంతో అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకానికి అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు. అందిన కాడికి దోచుకుంటున్నారు. ఉపాధి పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగినా చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు వెనకడుగు వేస్తున్నారు. దీంతో అక్రమార్కులు రాజకీయ అండదండలతో రెచ్చిపోతున్నారు. తిలా పాపం.. తలా పిడికెడు.. అన్న చందంగా ఇందులో అందరి పాత్ర కనిపిస్తోంది. కూలీల కష్టాన్ని దోచుకున్నది కొందరైతే, దొంగ మస్టర్లతో సొమ్ము పక్కదారి పట్టించింది మరి కొందరు. రూ.కోట్లల్లో నిధులు పక్కదారి పట్టినట్లు బయటపడినా చర్యలు లేవు. సామాజిక తనిఖీల్లో వెలుగు చూస్తున్న ఉదంతాలే ఇందుకు నిదర్శనం. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో ఉపాధి పనుల్లో రూ.4.97 కోట్ల దుర్వినియోగం జరిగినట్లు సోషల్ ఆడిట్‌ల ద్వారా నిర్ధారించారు. కానీ, ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా అక్రమార్కుల నుంచి రికవరీ చేయలేదంటే.. ఏ స్థాయిలో వారికి అండదండలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

ఉమ్మడి జిల్లాల్లో.. రూ.కోట్లల్లోనే అవినీతి

పనికి హాజరు కాని కూలీలతో కుమ్మక్కై మస్టర్లలో పేర్లు నమోదు చేసి.. డబ్బులు జమయిన తర్వాత ఉపాధి సిబ్బంది పంచుకుంటున్నారు. చేయని పని చేసినట్లుగా.. పాత పనినే కొత్తగా చేసినట్లు చూపించి సొమ్ము కాజేస్తున్నారు. పలు చోట్ల నకిలీ జాబ్ కార్డులకు బ్యాంకు ఖాతా సృష్టించి అవినీతికి పాల్పడ్డారు. ఇందులో కొందరు క్షేత్రస్థాయి సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఏపీవోలు భాగస్వాములు అయ్యారన్న ఆరోపణలున్నాయి. ఒక్కో జిల్లాలో రూ.కోట్లల్లోనే అక్రమాలు వెలుగు చూశా యి. మొక్కుబడిగా సామాజిక తనఖీలు చేస్తూ.. అక్రమార్కులకు సహకరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్స రానికి రూ.4.97 కోట్లు అవినీతి జరిగినట్లు తేలింది. బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టి.. ఉద్యోగాల నుంచి తొలగించాలి. వారి నుంచి సొమ్ము రికవరీ చేయాలి. చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు మీన మేషాలు లెక్కపెడుతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆరునెలల్లో.. సోపానమార్గం

- పాతకోటయ్యగుడి సందర్శన సులభం
- కోటప్పకొండ సందర్శనలో కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట, నరసరావుపేట, రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండలోని పాత కోటయ్యస్వామి గుడికి ఆరు నెలల్లో సోపానమార్గం అందుబాటులోకి తెస్తామని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. త్రికోటేశ్వరస్వామిని గురువారం కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ఎకో పార్కు, చిల్డ్రన్స్ పార్కు, నగరవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాత కోటయ్యస్వామి ఆలయ సందర్శనకు మెట్లదారి పనులు ఆరు నెలల్లో పూర్తి అవుతాయన్నారు. కార్తీక మాసం, సంక్రాంతి, శివరాత్రి పర్వదినాలను పురస్కరించుకుని వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. టూరిజం కేంద్రాల్లో అవసరమైన వసతులు డిసెంబరుకు పూర్తి చేస్తామన్నారు. సాగర్‌లో చిల్డ్రన్స్ పార్కు పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ రామకృష్ణ కొండలరావు, ఈవో చంద్రశేఖరరావు, డీఎఫ్‌వో కృష్ణప్రి య, ఆర్డీవో మధులత, తహసీల్దార్ వేణుగోపాలరావు పాల్గొన్నారు.

సంక్రాంతికి కొండవీడుకోట పండుగ

యడ్లపాడు: సంక్రాంతి పండుగ సందర్భంగా కొండవీడుకోటలో కొండ పండుగ నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కృతికాశుక్లా తెలిపారు. యడ్లపాడు మండలంలోని కొండవీడుకోటను కలెక్టర్ గురువారం సందర్శించారు. కోటలోని చిల్డ్రన్స్ పార్కు, నగరవనం, వేమనమందిరం, అనవేమారెడ్డి విగ్రహాన్ని పరిశీలించి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. వెదుళ్ల చెరువులో డీఎఫ్‌వో కృష్ణప్రియ, ఆర్డీవో మధులతలతో కలసి కలెక్టర్ సరదాగా బోటింగ్ చేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కొండవీడు కోటలో ఫుడ్ ఫెస్టివల్, కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తామన్నారు. చరిత్ర, ప్రకృతి కలగలసిన అద్భుతమైన పర్యాటక కేంద్రం కొండవీడు కోట అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. కోటలో పర్యాటకుల కోసం బోటింగ్, ట్రెక్కింగ్, హార్స్‌రైడింగ్, కయాకింగ్ వంటి సాహస, వినోద భరిత ఈవెంట్లతో పాటు నైట్ క్యాంపెయినింగ్ నిర్వహణ పై ఆలోచన చేస్తున్నామన్నారు. కొండ దిగువన పర్యాటక వసతి సముదాయ నిర్మాణానికి భూములను గుర్తించాలని ఆర్డీవోను ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ జిల్లా మేనేజరు నాయుడమ్మ, ఆర్అండ్‌బీ ఈఈ గీతారాణి, తహసీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో హేమలతాదేవి, ఎంపీటీసీ మద్దూరి శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు సాయిబాబు, సర్పంచ్ మానం సాంబయ్య, నాయకులు శిలార్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.


త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్న కలెక్టర్ కృతికా శుక్లాకు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ట్రస్టీ రామకృష్ణ కొండలరావు, ఈవో చంద్రశేఖరరావు


కొండవీడుకోట నమూనా పటాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

ధనత్రయోదశి మరియు దీపావళి రోజున గొప్ప డిస్కౌంట్ సేల్
కపలవాయి విజయ్‌కుమార్ జ్యూయలర్స్
మెయిన్ రోడ్, నరసరావుపేట.
ధనత్రయోదశి & దీపావళి శుభాకాంక్షలు
మా షాపు నందు 3వ అంతస్తులో బంగారు కోటింగ్‌తో 92.5 వెండి నగల ప్రత్యేక షోరూం కలదు
ప్రస్తుత బంగారు నగలు ధరలు పెరుగుదల దృష్ట్యా లైట్ వెయిట్ ఆభరణములు వచ్చి ఉన్నవి.
లిఫ్ట్ సౌకర్యం కలదు
ఈ నెల 18,19,20,21 శని, ఆది, సోమ, మంగళ వారములలో మా షాపు నందు కొనుగోలు చేయు 91.6 KDM హోల్‌మార్క్ ఆభరణములపై తరుగు, మజూరి, రాళ్ళ ఖరీదు లేకుండా అతి తక్కువ ఫ్లాట్‌రేట్‌పై అమ్మబడును.
అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచిన SWA DIAMONDS నగలపై 10% ప్రత్యేక డిస్కౌంట్
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన SWA డైమండ్ నగలు IGI సర్టిఫికెట్‌తో లభించును.
కమ్మలు, ఉంగరాలు రూ.10,000/- లు నుండి ప్రారంభం
కపలవాయి విజయకుమార్
ప్రెసిడెంట్ : ది ఆంధ్రప్రదేశ్ బులియన్ గోల్డ్ సిల్వర్ & డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్
అధ్యక్షులు : శ్రీ సుబ్బరాయ & నారాయణ కళాశాల, నరసరావుపేట. ఫోన్ : 9848157417
కేంద్రప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి బంగారు ఆభరణమునకు 6 అంకెల గల HUID నెంబరు కలిగి వుండవలెను.
గోడేపర్తి దేవరాజకిషోర్, ఫోన్ : 9849555761

జనవరి 4 నుంచి టైపు రైటింగ్ పరీక్షలు

గుంటూరు (విద్య), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది జనవరి 4న షార్ట్ హ్యాండ్, 24, 25 తేదీల్లో టైప్ రైటింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ టెక్నికల్, టైపు రైటింగ్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు టీవీఎస్ ప్రకాష్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు నిర్దేశించిన సమయంలో ఫీజులు చెల్లించాలని, ఇందుకుగాను సమీపంలోని టైప్ రైటింగ్ ఇనిస్టిట్యూట్స్ ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించాలని సూచించారు.

ఆర్వీఆర్‌జేసీ అధ్యాపకురాలి పరిశోధనకు అవార్డు



డాక్టర్ కవితను అభినందిస్తున్న రాయపాటి గోపాలకృష్ణ తదితరులు

గుంటూరు (విద్య) అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): చౌడవరంలోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.కవిత పరిశోధనకు జాతీయ స్థాయిలో అవార్డు లభించినట్లు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పుదుచ్చేరిలో వీడి గుడ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సహకారంతో బ్రైనీమీట్ సంస్థ అవార్డు అందజేసినట్లు పేర్కొన్నారు. డాక్టర్ జి.కవిత.. అడసోర్పన్ ఆఫ్ టెక్స్‌టైల్ డైస్ యూసింగ్ బయో ఆక్టివ్ ఫిల్టర్ బెడ్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను అవార్డు లభించినట్లు వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, వివిధ విభాగాల డైరెక్టర్లు డాక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు, డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎం.వి.పి.చంద్రశేఖర్ రావు, సీఈఓ డాక్టర్ ఆర్.హాఫీజ్ తదితరులు ఆమెకు అభినందనలు తెలిపారు.

తనఇష్టం లేకుండా చెల్లిని చేసుకున్నాడనే హత్య

- గణేష్ హత్య కేసులో ఏడుగురి నిందితుల అరెస్టు
- ప్రేమ పెళ్లి చేసుకున్న 14 రోజులకే బావను చంపిన బావమరిది
- వివరాలు వెల్లడించిన ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్

గుంటూరు కార్పొరేషన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): తన ఇష్టం లేకుండా తన చెల్లిని ప్రేమ పెళ్లి చేసుకున్నాడనే.. అక్కసుతో బావను 14 రోజులకే అత్యంత దారుణంగా బావమరిది హత్య చేసిన కేసులో.. ఏడుగురు నిందితులను పాత గుంటూరు పోలీసులు అరెస్ట్ చేసినట్లు గుంటూరు ఈస్ట్ డీఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. గురువారం పాత గుంటూరు పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి, ఆయన వివరాలు వెల్లడించారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం యాడఊరు గ్రామానికి చెందిన కుర్రా గణేష్ బుడంపాడు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. దూరపు బంధువు, తెనాలి రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన కీర్తి వీరాంజనేయదేవిని పెళ్లి చేసుకునేందుకు పెళ్లి చూపులకు వెళ్లాడు. అయితే గణేష్ పొట్టిగా ఉన్నాడని, తన చెల్లెల్ని ఇవ్వనని దేవి అన్నయ్య కీర్తి దుర్గారావు అయిష్టం వ్యక్తం చేయడంతో.. వారి పెళ్లి చూపులతోనే ఆగిపోయింది.

అయితే అప్పటికే ఒకరి ఫోన్ నంబరు ఒకరు తీసుకున్న గణేష్, దేవి ఇద్దరూ తరచుగా మాట్లాడుకుంటూ ప్రేమలో పడ్డారు. ఇద్దరూ అమరావతిలో వివాహం చేసుకొని నల్లపాడు పోలీసులను ఆశ్రయిం చారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన దుర్గారావు పోలీసుల ముందే.. గణేష్‌ని చంపేస్తానని హెచ్చరికలు చేశాడు. అన్నట్లుగానే ఈ నెల 7న తన బావ గణేష్‌ను హతమార్చేందుకు పథకం రూపొందించాడు. తన స్నేహితులు కొలకలూరుకు చెందిన షేక్ నూర్ బాషా జిలాని, బత్తెన లోకేష్, కీర్తి పాములు, నందివెలుగు గ్రామానికి చెందిన తుమ్మల శివయ్య, జంప ని వంశీ, గుంటూరు రూరల్ మండలం గోర్లవారిపాలేనికి చెందిన శా ఖమూరి గోపికృష్ణ, కుంచనపల్లికి చెందిన దాసరి వీరయ్య తదితరుల సహకారంతో గణేష్‌ను అత్యంత దారుణంగా హత్య చేశాడు. పొన్నూరు రోడ్డులో ఎం కన్వెన్షన్ వద్ద దుర్గారావు మరో ఇద్దరు కలిసి... స్కూటీపై వస్తున్న గణేష్‌ను అడ్డగించి విచక్షణారహితంగా కత్తులతో పొడిచారు. అడ్డం వచ్చిన గణేష్ స్నేహితుడు రంగుల కరుణాని కూడా చంపేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడ నుంచి కరుణ పారిపోయాడు. తీవ్ర రక్తపు మడుగులో ఉన్న గణేష్‌ను ఆసుపత్రికి తీసుకెళ్లే లోపే చనిపోయాడు. మృతుడి తండ్రి శివాంజనేయులు ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసిన పాత గుంటూరు పోలీసులు నిందితుల కోసం ప్రత్యేక టీంలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ప్రధాన నిందితుడు, మృతుని బావమరిది దుర్గారావు నేరుగా కోర్టులో లొంగిపోయాడు. హత్యకు ఉపయోగించిన కత్తులు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం పరుచుకున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభను కనబరిచిన పాత గుంటూరు పోలీసులను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించినట్లు తెలిపారు.



నిందితులను అరెస్టు చేసిన డీఎస్పీ అజీత్, సీఐ వెంకట ప్రసాద్. (వెనుక వరుసలో అరెస్టయిన నిందితులు (ఇన్‌సెట్‌లో) హత్యకు ఉపయోగించిన కత్తులు

తెనాలి రైల్వే స్టేషన్‌లో గంజాయి పట్టివేత



గంజాయి ప్యాకెట్లు పరిశీలిస్తున్న ఎస్ఐ వెంకటాద్రి, తహసీల్దార్ గోపాలకృష

తెనాలి క్రైం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): తెనాలి రైల్వే స్టేషన్‌లో పెద్ద మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు జీఆర్పీ ఎస్ఐ వెంకటాద్రి గురువారం వెల్లడించారు. (18189)టాటానగర్ నుంచి ఎర్నాకుళం వెళ్లే రైలులో అనుమానాస్పదంగా బ్యాగు ఉందన్న సమాచారంతో తెనాలి జీఆర్పీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఒకటవ ప్లాట్‌ఫాంలో రైలు ఆగగానే బోగీలను సిబ్బంది పరిశీలించారు. ఎస్ 5 బోగీలో అనుమానాస్పదంగా ఉన్న బ్యాగ్‌లో నాలుగు సీల్డ్ ప్యాకెట్లును గుర్తించారు. తహసీల్దారు కేవీ గోపాలకృష్ణ సమక్షంలో వాటిని పరిశీలించగా 4.4 కిలోల గంజాయి లభించింది. దీనిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వరుస దొంగతనాల కేసులో నిందితుడి అరెస్టు



పోలీసుల అదుపులో నిందితుడు

కొల్లిపర, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వరుస దొంగతనాల కేసుల్లో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ కోటేశ్వర రావు వివరాలు మేరకు.. కొల్లిపరకు చెందిన షేక్ శేషావలి(19) వరుస దొంగతనాలకు పాల్పడుతున్నాడు. గ్రామంలో ఈ నెల 12, 13వ తేదీల్లో రాత్రి జొన్నల జానరెడ్డి, దూల్ల వెంకటపుల్లారావు, తియ్యగూర విద్యాసాగర్ రెడ్డి గృహాల్లో దొంగతనాలు జరిగాయి. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. నిందితుడు, కొల్లిపరకు చెందిన షేక్ శేషావలిని బుధవారం ఇంటి వద్ద అరెస్టు చేశారు. అతను దొంగిలించిన వస్తువులు ల్యాప్‌టాప్, ఫోను, వాచ్, సిల్వర్ రింగ్, బ్రాస్‌లెట్, దొంగతనానికి ఉపయోగించిన వస్తువును స్వాధీనం చేసుకున్నారు. గురువారం కోర్టులో నిందితుడిని హాజరు పర్చినట్లు ఎస్ఐ తెలిపారు.

పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- మార్కెటింగ్ జేడీ శ్రీనివాసరావు



ఏఎంసీల సెక్రెటరీలతో సమావేశమైన జేడీ శ్రీనివాసరావు

గుంటూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలో గుర్తించిన ఏఎంసీల పరిధిలో పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు చేసుకోవాలని మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు ఆదేశించారు. గురువారం చుట్టుగుంటలోని మార్కెటింగ్ ఏడీ కార్యాలయంలో ఆయన ఏఎంసీల సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ పత్తి కొనుగోళ్లలో నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలన్నారు. ఇందు కోసం అన్ని విషయాలపై స్పష్టమైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనుభవం ఉన్న సిబ్బందికి డ్యూటీలు వేయాలన్నారు. అలానే ఏఎంసీల మార్కెట్ ఫీజు వసూళ్లని లక్ష్యం మేరకు చేయాలని ఆదేశించారు. రైతుబజార్ల ఆధునీకీకరణకు ప్రతిపాదనలు నివేదించాలన్నారు. కృష్ణనగర్ రైతుబజార్ టెండర్ ప్రక్రియని పూర్తి చేసి.. త్వరితగతిన పనులు ప్రారంభం అయ్యేలా చేడాలన్నారు. మిర్చి యార్డులో ఎగుమతులకు లారీ ఓనర్ల కారణంగా ప్రతిష్టంభన తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు. ఆడిట్ అభ్యంతరాలు ఉంటే వెంటనే వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ డీడీ దివాకర్, ఏడీ సత్యన్నారాయణ చౌదరి పాల్గొన్నారు.

పెదకోనేరులో దూకి మహిళ ఆత్మహత్య

మంగళగిరి సిటీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి గండాలయపేటకు చెందిన కామాక్షి (28) గురువారం ఉదయం కోనేరులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఇటీవల ఆమె భర్త, కుమారుడు అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆమె తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఉంటుందని భావిస్తున్నారు. మంగళగిరి అగ్నిమాపక సిబ్బంది కోనేరులోని మృతదేహాన్ని బయటకు తీశారు. పట్టణ ఎస్ఐ రవీంద్ర నాయక్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	130, 139, 150
చికెన్ విత్ స్కిన్(కిలో)	250.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	260.00

గోల్డెన్ అవర్స్‌లో మెరుగైన పక్షవాత చికిత్సలు

- న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయ



కేర్ గివర్స్ మీట్‌లో డాక్టర్ విజయ, డాక్టర్ వీరమ్మ

గుంటూరు మెడికల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పక్షవాతం వస్తే సకాలంలో స్పందించి గోల్డెన్ అవర్స్‌లో (మొదటి నాలుగున్నర గంటలు) వైద్య చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాలని ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఐఎస్ఏ) జాతీయ అధ్యక్షురాలు, ప్రముఖ న్యూ రాలజిస్ట్ డాక్టర్ పి.విజయ సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలితో సాధ్యమైనంత వరకు పక్షవాతం బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పక్షవాత అవగాహన మాసం సందర్భంగా కొత్త పేటలోని లలితా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌లో గురువారం నిర్వహించిన స్ట్రోక్ సర్వైవర్స్, కేర్ గివర్స్ మీట్‌లో ఆమె ముఖ్య అతిథిగా ప్రసం గించారు. పక్షవాతం బారిన పడ్డ రోగులకు గోల్డెన్ అవర్‌లో వైద్యచి కిత్సలు అందిస్తే వారు కోలుకొని సాధారణ జీవితం గడిపే అవకా శాలు అధికంగా ఉంటాయని వెల్లడించారు. ఈ సందర్భంగా పక్షవాతం నుంచి కోలుకున్న రోగులు (స్ట్రోక్ సర్వైవర్స్), వారి కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని తమ అనుభవాలను, జ్ఞాపకాలను, కో లుకున్న పద్ధతులను పంచుకున్నారు. కొంతమంది స్వచ్ఛందంగా వచ్చి మాట్లాడుతూ.. ఇలాంటి విలువైన కార్యక్రమానికి హాజరైన తరు వాత ప్రజల్లో అవగాహన పెంచడం మన కనీస బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు వీరమ్మ, రేష్మ, ఉషాకిరణ్ బెహరా, అజ్మానాజ్, అజయ్, సైకాలజిస్ట్ సరోజ, ఫిజియోథెరపీ, డైటీషియన్, లైఫ్ స్టైల్ కౌన్సిలింగ్ నిపుణులు పాల్గొన్నారు.

56,640 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 53,310 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 56,640 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 11,920 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	10000	12500
334	10000	15000	ఏసీ కామన్ వెరైటీ		
నెంబరు. 5	10000	14500	334	10500	15000
273	10500	13700	నెంబరు. 5	10000	14800
341	10000	15500	341	10000	15600
4884	----	----	4884	----	----
సూపర్ 10	----	----	సూపర్ 10	10000	14700
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	15200	తేజ	10000	15000
షార్క్-1	-----	----	బ్యాడిగి	10000	15300
బ్యాడిగి	10500	15800	దేవనూరు డీలక్స్	10500	14800
దేవనూరు డీలక్స్	10000	14700	తాలుకాయలు	5000	8000

మహిళ అత్యాచారం కేసు విచారణలో పురోగతి

గుంటూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కదులుతున్న రైలు బోగీలో ఒంటరి మహిళపై అత్యాచారం, దోపిడీ కేసులో అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రాజమహేంద్రవరం ప్రాంతానికి చెందిన మహిళ ఈ నెల 13న సంత్రాగచ్చి- చెర్లపల్లి స్పెషల్ ట్రైన్‌లో సికింద్రాబాద్ వెళ్తోంది. ఆగంతుకుడు గుంటూరు సమీపంలో ఆమె ఉన్న బోగీలో ఎక్కేందుకు ప్రయత్నించాడు. డోర్ తీయమని ప్రాధేయపడ్డాడు. కదిలే రైలు నుంచి పడిపోతాడని భయపడిన బాధిత మహిళ డోర్ తెరిచింది. దీంతో లోనికి ప్రవేశించిన ఆగంతకుడు కత్తితో ఆమెను బెదిరించి అత్యాచారం చేయడమే కాకుండా.. ఆమె బ్యాగును అపహరించుకుపోయాడు. రూ.5,600 నగదు, సెల్ ఫోను ఉన్నాయి. నిందితుడు నల్లపాడు పోలీస్ స్టేషన్ వద్ద బోగీలోకి ప్రవేశించి కేవలం 12 నిమిషాల వ్యవధిలో పెదకూరపాడు రైల్వే స్టేషన్‌కు సమీపంలో రైలు వేగం నెమ్మదించడంతో దిగి పారిపోయాడు. బాధితురాలు సికింద్రాబాద్ వెళ్లిన తర్వాత అక్కడ ఆర్పీఎఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రైలులో ఒంటరిగా ఉన్న మహిళపై అత్యాచారం ఘటన సంచలనం సృష్టించింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గతంలో రైళ్లలో ఈ తరహా నేరాలకు పాల్పడిన పాత నేరస్తుల జాబితాను తిరగేస్తున్నారు. విజయవాడ, ఒంగోలుకు చెందిన పలువురిని అనుమానిస్తున్నారు. ఇప్పటికే పోలీసులు ఆయా అనుమానితుల ఫొటోలను బాధితురాలికి పంపి నిందితుడిని గు ర్తించే ప్రయత్నంలో ఉన్నారు. మరోవైపు సీసీ పుటేజీలతో పాటు సెల్ ఫోన్ డంప్‌ను కూడా పరిశీలిస్తున్నారు.

గురువారం రాత్రికి నేరస్తుడికి సంబంధించి పోలీసులు కొంత పురోగతి సాధించినట్లు తెలుస్తోంది. ఒకటి రెండు రోజుల్లో నిందితుడిని పట్టుకుంటామని రైల్వే పోలీసులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఈ కేసులో నిందితులను పట్టుకున్నామని సో షల్ మీడియాలో జరుగుతోన్న ప్రచారాన్ని రైల్వే పోలీసులు ఖండించారు.

గొట్టిపాళ్లలో చోరీ

- 7 సవర్ల బంగారం, రూ. 60 వేల అపహరణ

వెల్దుర్తి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): గొట్టిపాళ్లలో ఓ గృహంలో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన పులిమెల దానమ్మ తన తల్లిదండ్రులతో కలిసి జీవిస్తోంది. రెండు రోజుల క్రితం తెనాలిలోని బంధువుల ఇంటికి దానమ్మ తల్లిదండ్రులతో కలిసి వెళ్లింది. గురువారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా.. వెనుకభాగం తలుపుల గడి ఒంగిపోయి ఉండడం గమనించారు. అనుమానం వచ్చి ఇంట్లో పరిశీలించగా గృహంలో దాచుకున్న ఏడు సవర్ల బంగారం, రూ.60 వేల నగదు అపహరణకు గురైనట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా.. మాచర్ల రూరల్ సీఐ నఫీజ్ బాషా, వెల్దుర్తి ఎస్ఐ సమందర్‌వలి చోరీ జరిగిన గృహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➺ గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు ఆఫీసు బాయ్ (30 సం॥లోపు) మరియు పని మనిషి కావలెను. సంప్ర॥ 9703777458
AJG-249282

అమ్మకము

➺ గుంటూరు, GT రోడ్డులో బాగా రన్నింగ్‌లో ఉన్న పేరొందిన ఫ్రాంచైజ్ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు. Contact : 76709 89630.
AJG-249239

స్థలం అమ్మకము

➺ గుంటూరు అమరావతి రోడ్డు, రెడ్డిపాలెం, హిమనినగర్ 2వ లైను, సచివాలయం ప్రక్కన 300 గజాల దక్షిణం ఫేస్ స్థలం అమ్మకానికి కలదు. 150+150 గజాలుగా కూడా అమ్మబడును. సంప్ర॥ Cell No : 8099147726, 6305839392.
AJG-249401

ఇల్లు అమ్మకము

➺ పాత అమరావతి మ్యూజియం దగ్గర, రోడ్డు ప్రక్కనే 200 చ.గ.లలో నిర్మించిన ఇల్లు అమ్మబడును. ధర 80 లక్షలు సంప్ర॥ 7702438344
AJG-249281

అద్దెకు

➺ గుంటూరు - గోరంట్ల లోని 8వ లైన్, లక్ష్మీ నగర్ (Next Zen school దగ్గర) నివాస గృహము కుటుంబమునకు అద్దెకు కలదు. సంప్ర॥ 93464 46079
AJG-249277

FUNCTION HALL

➺ శుభవార్త: తాడేపల్లి, సులకపేట సెంటర్‌లో ఉన్న SSSV AC ఫంక్షన్‌హాల్ 100 కార్ల పార్కింగ్, 2 రోడ్స్ సౌకర్యంతో 5700 గజాల స్థలంలో అందరికి అనుకూలంగా ఉంది. ఫంక్షన్ చేసుకునేవారు, ఈవెంట్స్ నిర్వహించేవారు సంప్ర:94935 02289, 99499 11302
AJB-456

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➺ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర: 88024 89999
AJB-235840

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు 99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

సర్వీసెస్

నవయుగ ట్రస్ట్

➺ నవయుగ ట్రస్ట్ వారిచే కృత్రిమ అవయవములు 50% రాయితీతో అమర్చబడును. మోకాలి క్రింద వరకు 7,000/- మోకాలిపైన 25,000/-. ఖరీదు 1-11-25 నుండి 31-12-25 వరకు అమర్చబడును. డాక్టర్ జి. వెంకట్రావు, 2వ లైను, సుబ్బారావు కాలనీ, విజయవాడ-8, సెల్ :76800 24648
AJB-235842

DWARAKA RESIDENCY
FLAT FOR SALE



3BHK FULL FINISHED LUXURY FLATS
5 FLOORS 5 FLATS
1. Daikin A.C for All Rooms & Hall
2. Kitchen Chimney
3. Geysers
4. Total Luxury Cupboards
5. Bathroom Fancy tiles
Contact : 99890 11821 98483 53278
DWARAKA NAGAR, MAINRAOD 4TH LINE, NAGARALU, GUNTUR.


CHANGE OF NAME

➺ I, Shaikh Qursheedunnisa wife of Abdul Salam Shak Residing of 25-13-7/9, Near. Tukaram Rice Mill, 29th ward, Ponnur Mandalam, VPO. Ponnur, Teh. Ponnur, Distt. Guntur State.(AP) Pin-522124 declare that my name in my Aadhar card is Shaik Khurshid uraf Shaik Qursheedunnisa wrong, but correct name is Shaikh Qursheedunnisa that I have changed my name from SHAIK KHURSHID URAF SHAIK QURSHEE-DUNNISA to SHAIKH QURSHEEDUNNISA. Vide Affidavit dated 10-10-2025 before at Notary Ferozepur
AJH-3201

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 91103 23914
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 97048 67908
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు
ఇట్లు : బ్రాంచ్ మేనేజర్



గుంటూరు :నాజ్‌థియేటర్	నరసరావుపేట:గీతామల్టీప్లెక్స్
గుంటూరు :హరిహరమహల్	నరసరావుపేట:లక్ష్మీనరసింహ
గుంటూరు :వి. ప్లాటినో	రేపల్లె :రాజ్యలక్ష్మి
గుంటూరు :ఫోనిక్స్‌మాల్ (మైత్రి)	పొన్నూరు :శ్రీలక్ష్మి
గుంటూరు :జె.ఎల్.ఈ. సినిమాస్	బాపట్ల :విజయకృష్ణ
తెనాలి :సంగమేశ్వర	మంగళగిరి :వెంకటేశ్వర
ఒంగోలు :కృష్ణా	సత్తెనపల్లి :ఈశ్వరసాయి
ఒంగోలు :రవిప్రియకాంప్లెక్స్	చీరాల :మోహన్
	అద్దంకి :VNS
	చీమకుర్తి :కె3కె సినిమాస్

VAMSI NANDIPATI ENTERTAINMENTS (P) LTD release

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయం : లెవల్ -3, ఓక్ హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్) ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : https://www.shriramfinance.in./auction
రిజిస్టర్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండి, చెన్నై - 600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034 మరియు బ్రాంచి ఆఫీస్ : మెయిన్ రోడ్డు, చిలకలూరిపేట.

శ్రీ ఇమ్మడి సత్యనారాయణ గారికి చెందిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 9 (1) నందలి నిబంధనలతో చదువకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ది. 06-09-2025 తేదీ నాటి ఉద్దేశించిన అమ్మకపు నోటీసు గడువు ముగిసిన 30 రోజుల తర్వాత జారీ చేయబడిన నియమం 9(1) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో పాటు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేం అమ్మకం నోటీసు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల చట్టం, 2002 ప్రకారం 54/2002/ఆర్/డబ్ల్యూ రూల్ 8 (6) లోని సెక్షన్ 13 (8) క్రింద మీరందరూ మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో విఫలమైనారు. కాబట్టి ఈ ఈ-వేలం అమ్మకం నోటీసు జారీ చేయబడింది. ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు / సహ ఋణగ్రహీతలు / సహ దరఖాస్తుదారులకు తెలియజేయదానికి ఇది ఉద్దేశించబడింది.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖా దారుల పేర్లు	తేది & మొత్తం 13 (2) డిమాండ్ నోటీసు	శ్రీ ఇమ్మడి సత్యనారాయణ గారికి చెందిన ఆస్తి వివరాలు	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1) శ్రీ కృష్ణ చైతన్య ఇమ్మడి, తండ్రి : సత్యనారాయణ ఇమ్మడి, డి.నెం. 25-207, దర్గా వీధి, దొరవారి బావి, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట టౌన్ & మండలం, పల్నాడు జిల్లా - 522616. ఇక్కడ కూడా శ్రీ కృష్ణ చైతన్య ఇమ్మడి, తండ్రి : సత్యనారాయణ ఇమ్మడి, డి.నెం. 16-129, వేజండ్లవారి వీధి, చిలకలూరిపేట టౌన్ & మండలం, పల్నాడు జిల్లా - 522616.	చెల్లించాల్సిన మొత్తం రూ. 77,03,391/- (అక్షరాలా డెబ్బై ఏడు లక్షల మూడు వేల మూడు వందల తొంభై ఒక్క రూపాయి మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు, చట్టపరమైన మరియు అన్ని యాదృచ్ఛిక ఖర్చులతో పాటు ఋణ ఒప్పందం అకౌంట్ నెం. CHLPTTF2109300006 డిమాండ్ నోటీసు తేది : 21-08-2023	గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, బ్లాక్ నెం. 37, పురుషోత్తపట్నం గ్రామం, డి.నెం. 336/2ఎ3, 336/2ఎ మరియు 336/2సి2 వద్ద ఎకరా 2.26 సెంట్లు అందలి కెనాల్ కొరకు ఎకరా 0.10 సెంట్లు వదలగా మిగిలినది ఎకరా 2.16 సెంట్లు అందలి ఎకరా 0.54 సెంట్లు లేదా 2613.6 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి. హద్దులు : తూర్పు : ఇమ్మడి విజయశాంతి గారి భూమి, పడమర : ఇమ్మడి విజయశాంతి గారి భూమి, దక్షిణం : విడదల చిన్న సత్యం గారి భూమి, ఉత్తరం : తోట రాజయ్య, మోలయ్య తదితరుల భూమి. పై సరిహద్దుల మధ్య ఎకరా 0.54 సెంట్లు లేదా 2613.6 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి కి సూనె పానకాలు మన్యం మీదుగా తూర్పు వైపున 5 గజాల వెడల్పు గల నడవ ద్వారా ఉత్తరం వైపున ఉన్న రోడ్డును చేరుకోవడానికి, ప్రవేశించడానికి మరియు ఆక్రమణకు హక్కు కలిగి ఉంది. (ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 1966/2003, చిలకలూరిపేట ఎస్.ఆర్.ఓ.) రిజర్వు ధర మొత్తం : రూ. 83,84,000/- (అక్షరాలా ఎనభై మూడు లక్షల ఎనభై నాలుగు వేల రూపాయలు మాత్రమే) ఇఎండి మొత్తం : రూ. 8,38,400/- (అక్షరాలా ఎనిమిది లక్షల ముప్పై ఎనిమిది వేల నాలుగు వందలు మాత్రమే) బిడ్ పెంపుదల : రూ. 25,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల, EMD సమర్పించుటకు చివరి తేది : 21-11-2025, సమయం : ఉ॥ 10 గం.ల నుండి సా॥ 5 గం॥ల వరకు	క్రింద ఇక్కడ వివరించిన ఖాతా వివరాలకు D.D. ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంకు పేరు : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ శాఖ - బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబయి-400710 బ్యాంక్ అకౌంట్ నెం.: కరెంట్ అకౌంట్ నెం. 23001020000 5265 IFSC కోడ్ : UTIB0000230.	22 నవంబర్ 2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు	అధీకృత అధికారి : యం. కాశి వీరాంజనేయులు, కాంటాక్ట్ నెం. 9885888929 పి. బాషా కాంటాక్ట్ నెం. 9059819351 కస్టమర్ కేర్ : 022-40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 20-11-2025 కి ముందు వరకు సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

2) కృష్ణ రాయల్ ఇమ్మడి, తండ్రి : సత్యనారాయణ, డి.నెం. 25-207, దర్గా వీధి, దొరవారి బావి, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట - టౌన్ & మండలం, పల్నాడు జిల్లా - 522616. ఇక్కడ కూడా : కృష్ణ రాయల్ ఇమ్మడి, తండ్రి : సత్యనారాయణ, సత్య విజయ సంయుక్త హాస్పిటల్, (ఎస్‌విఎస్ హాస్పిటల్), కోడూరు రోడ్డు, అవనిగడ్డ, కృష్ణా జిల్లా, పిన్ - 521121. 3) సత్యనారాయణ ఇమ్మడి, డి.నెం. 25-207, దర్గా వీధి, దొరవారి బావి, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట - టౌన్ & మండలం, పల్నాడు జిల్లా - 522616. ఇక్కడ కూడా : సత్యనారాయణ ఇమ్మడి, సత్య విజయ సంయుక్త హాస్పిటల్, (ఎస్‌విఎస్ హాస్పిటల్), కోడూరు రోడ్డు, అవనిగడ్డ, కృష్ణా జిల్లా, పిన్ - 521121. 4) గుమ్మడియాల వెంకటేశ్వర్లు, తండ్రి : యలమంద, డి.నెం. 10-267/1, గుర్రాల చావిడి, హెచ్‌పి గ్యాస్ గోడౌన్ దగ్గర, చిలకలూరిపేట టౌన్ & మండలం, పల్నాడు జిల్లా - 522616. 5) ఇమ్మడి శ్యామ్‌జి కృష్ణ, కేరాఫ్ : కృష్ణ చైతన్య, డి.నెం. 25-207, దర్గా వీధి, దొరవారి బావి, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట - టౌన్ & మండలం, పల్నాడు జిల్లా - 522616. ఇక్కడ కూడా : ఇమ్మడి శ్యామ్‌జీ కృష్ణ; కేరాఫ్ : కృష్ణ చైతన్య, డి.నెం. 16-129, వేజండ్లవారి వీధి, చిలకలూరిపేట టౌన్ & మండలం, పల్నాడు జిల్లా - 522616.

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది. 22-11-2025 లోగా పైన తెలిపిన మొత్తముతో పాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవాల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.
ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూద్రి, కాంటాక్ట్ నెం. 9833922941, Mr.GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి : శ్రీ యం. కాశి వీరాంజనేయులు, మొబైల్ నెం. 9885888929 నందు సంప్రదించగలరు.
బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ https://www.shriramfinance.in/auction ను చూడండి.
ప్రదేశం : గుంటూరు, తేది : 15-10-2025 సం/- (అధీకృత అధికారి)

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రః 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867

ఈకేవైసీ పూర్తి చేయాలి-ఎంపీడీవో శ్రీనివాసరావు

రెంటచింతల, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ వేతనదారులకు ఈకేవైసీ శతశాతం పూర్తి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసరావు సూచించారు. గురువారం కార్యాలయంలో ఉపాధి ఏపీవో, ఈసీ, సాంకేతిక, క్షేత్ర సహాయకులతో పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల ఒకటోతేదీ నుంచి ఈకేవైసీ ద్వారా హాజరుతీసుకోనున్నట్లు తెలిపారు. పండ్లతోటల్లో మొక్కలు వేసుకునేందుకు రైతులకు అవగాహన కల్పించి అంచనాలు తయారుచేయాలని కోరారు. యుక్తదార్‌యాప్ ద్వారా పనులకు జియోట్యాగింగ్ చేయాలన్నారు. సమావేశంలో ఏపీవో వెంకటేశ్వర్లు, ఎఫ్‌ఏలు గాలయ్య, రాజాయాదవ్, బ్రహ్మయ్య, రమేష్, ఏడుకొండలు పాల్గొన్నారు.

నేడు వీవోఏలకు శిక్షణ

మాచవరం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ రాజ్, ఐటీసీ సంయుక్త ఆధ్వర్యంలో వీవోఏలకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో చిరంజీవి గురువారం తెలిపారు. కార్యక్రమానికి అన్ని గ్రామాల వీవోఏలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని ఆయన తెలిపారు.

నకరికల్లులో ..

నకరికల్లు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ఈనెల 17వ తేదీ శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వీవోఏలకు, స్వయం సహాయక సంఘ సభ్యులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో జీ కాశయ్య తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ నుంచి ఇద్దరు వీవోఏలకు, ఇద్దరు స్వయం సహాయక సంఘ సభ్యులకు ఈ శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. శిక్షణకు ఎంపిక చేసినవారు హాజరు కావాలన్నారు.

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దివ్వెల

సత్తెనపల్లి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా సత్తెనపల్లికి చెందిన దివ్వెల శ్రీనివాసరావును నియమిస్తూ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు దేవతి భగవన్నారాయణ ఉత్తర్వులు జారీచేశారు. ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీనివాసరావు గురువారం అన్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో గురువారం 43.88 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 38,880 క్యూసెక్కులు ప్రాజెక్టు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 16,600, లీకుల ద్వారా 400, ఒక గేటుద్వారా 20,741, మొత్తం 37,741 క్యూసెక్కులు దిగువకృష్ణకు విడుదలచేస్తున్నారు.

గూగుల్ క్లౌడ్‌తో రాష్ట్రం తలరాత మారబోతోంది

● టీడీపీ సీనియర్ నేత యాగంటి

మాచర్ల, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): గూగుల్ క్లౌడ్‌తో రాష్ట్రం తలరాత మారబోతుందని టీడీపీ సీనియర్ నేత యాగంటి మల్లికార్జునరావు అన్నారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నాడు చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తెస్తే ఇప్పుడు లోకేశ్ విశాఖకు గూగుల్ తెచ్చారన్నారు. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ క్లౌడ్ రూ.1.33లక్షల కోట్ల పెట్టుబడితో 2లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబోతుందన్నారు.



విద్యార్థులకు వైద్య పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న పీహెచ్‌సీ డాక్టర్లు

ప్రభుత్వ హాస్టల్ పరిశీలన

బెల్లంకొండ, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని కస్తూర్బా పాఠశాల, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, పాపాయపాలెం బీసీ హాస్టల్‌ను మండలంలోని చంద్రాజుపాలెం పీహెచ్‌సీ సిబ్బంది బుధవారం పరిశీలించారు. జిల్లా అధికారులు, మెడికల్ హెల్త్ అధికారి సూచనల ప్రకారం పాఠశాలలో తనిఖీ చేస్తున్నట్టు వారు పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. హాస్టల్‌లో ఉన్న వంట గదులను, ఇతర ప్రాంతాలను పరిశీలించి వార్డెన్‌లకు పలు సూచనలు చేశారు. వంట పరిశుభ్రంగా ఉండాలని ఏజెన్సీలకు సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ బాషా, ప్రిన్సిపల్ చేవూరి పెదబాబు, శంకర్‌రెడ్డి, సునీత తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి డ్వాక్రా మహిళలు సహకరించాలి

క్రోసూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల అభివృద్ధికి డ్వాక్రామహిళలు తమ వంతు సహకారం అందించాలని క్రోసూరు ఎంపీడీవో రవికుమార్ అన్నారు. మూడురోజులుగా జరుగుతున్న శిక్షణా కార్యక్రమం గురువారం డ్వాక్రా మహిళలకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మహిళలు తడి, పొడిచెత్తను వేరు చేయటం, తద్వారా సంపద సృష్టించటం వంటి కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎరువులు తయారుచేసే విధానం గురించి వీవోలకు శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, పీఎస్ డాక్టర్ కోటేశ్వరరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ఆర్థిక సహాయం అందిస్తున్న జొన్నలగడ్డ శ్రీను, బొల్లా శ్రీను, సర్వేశ్వరరావు, వీరాస్వామి, పిల్లి చెన్నారావు



పిడుగురాళ్ల, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 2వ వార్డుకు చెందిన లాకా రామరాజు మృతి పట్ల పట్టణ పార్టీ శ్రేణులు సంతాపం వ్యక్తం చేశారు. వార్డులో టీడీపీ బలోపేతానికి రామరాజు కుటుంబం చేసిన కృషి మరవలేనిదని పిల్లి చెన్నారావు, జొన్నలగడ్డ శ్రీను, బొల్లా శ్రీను, పీఏసీఎస్ అధ్యక్షుడు వడ్డవల్లి సర్వేశ్వరరావు అన్నారు. రామరాజు కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సూచనలమేరకు రూ.20వేలను అందించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ తురకా వీరాస్వామి, సయ్యద్ అమీర్‌అలీ, మందా డేవిడ్, బూదేయ్య, షేక్ సైదా, బిజిలి వెంకట్రావు, వల్లెపు రామకృష్ణ, జమ్మిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

దుర్గి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): దుర్గి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యాన రక్తదాన శిబిరం నిర్వహించారు. తహసీల్దార్ కరుణకుమార్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి అన్నారు. ఈ శిబిరంలో 20 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణ, ఏవో శివప్రసాద్, జానకి రామయ్య, మేకల దాసు, శెట్టిపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం



సమావేశం నిర్వహిస్తున్న ఆర్డీవో మురళీకృష్ణ

భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి

● ఆర్డీవో మురళీకృష్ణ

గురజాలటౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా దేవాలయాల వద్ద భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆర్డీవో మురళీకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మండలంలోని దైద అమరలింగేశ్వరస్వామి, పిడుగురాళ్ల మండలం గుత్తికొండ బిలంకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవదాయ, మండల స్థాయి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. భక్తుల రద్దీని నియంత్రించడం, భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, వైద్యం, శానిటేషన్ వంటి సౌకర్యాలను కల్పించాలన్నారు. మరుగుదొడ్లు, స్నానాల గదులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పోలీసు అధికారులు ట్రాఫిక్ లేకుండా చూడాలన్నారు. సమావేశంలో డీఎస్పీ జగదీష్, నాగార్జున సాగర్ కుడి కాలువ ఛైర్మన్ పులుకూరి కాంతారావు, తహసీల్దార్ మధుబాబు, ఈవో పూర్ణచంద్రరావు, ఎంపీడీవో గౌసియాబేగం, పిడుగురాళ్ల సీఐ వెంకట్రావు, గురజాల ఎస్ఐ వినోద్‌కుమార్, కూటమి నేతలు కటికం అంకారావు, జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, అడపా శ్రీనివాసరావు, నేలవల్లి బొల్లయ్య, పోటు నాగేశ్వరరావు, శరమాల హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

సత్తెనపల్లి రూరల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌లపై మండలంలోని వీవోఏలకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు గురువారం ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్‌గా వచ్చే వ్యాధులు వ్యాప్తి చెందకుండా అధికారులతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వీవోఏ, స్వయం సహాయక సంఘాల సభ్యులదన్నారు. ఈ సందర్భంగా పచ్చదనం, పరిశుభ్రత, ఘన వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్ట్ ట్రైనర్ సీహెచ్ బొల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు కుంభా వెంకటేశ్వర్లు, సీహెచ్ శ్రీనివాసరావు, కే అంజిరెడ్డి పాల్గొన్నారు.

● అచ్చంపేట, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): అచ్చంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌లపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఎంపీడీవో కే శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యంతోపాటు మొక్కల పెంపకంపై దృష్టి సారించాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. కార్యక్రమంలో డ్వాక్రా గ్రూపు లీడర్లు, అధికారులు, ఈవోపీఆర్డీ మురళీకృష్ణ పాల్గొన్నారు.

● అమరావతి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): థీమ్-5లో భాగంగా పచ్చదనం, పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని వీఏఓ, స్వయం సహాయక సంఘాల మహిళలకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహనా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో పార్వతి మాట్లాడుతూ ఇంటిలో వ్యర్థాలను తడి చెత్త, పొడిచెత్తను వేరు చేసి హరిత రాయబారులకు ఇవ్వాలని తెలిపారు. పొడిచెత్తను స్వచ్ఛరథంలో ఇచ్చి నిత్యావసరాలు పొందాలన్నారు. పెరట్లో ఆకుకూరలు, కూరగాయలు పెంచుకోవాలన్నారు.



సత్తెనపల్లి: మాట్లాడుతున్న ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి



అచ్చంపేట: మాట్లాడుతున్న ఎంపీడీవో కే శ్రీనివాసరావు

● వెల్దుర్తి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజులుగా జరుగుతున్న సర్పంచ్‌ల శిక్షణా కార్యక్రమం గురువారంతో ముగిసింది. ముందుగా అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. పారిశుధ్యం, తడి, పొడి చెత్త సేకరణ, క్లీన్ అండ్ గ్రీన్ వంటి వాటితోపాటు గ్రామాల అభివృద్ధి, చేపట్టాల్సిన పనులపై సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, ఈవోపీఆర్డీ మకట్‌లాల్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ లోన్ బాధితులకు బంగారమే నష్ట పరిహారంగా ఇవ్వాలి

● బ్యాంక్ మేనేజర్‌కు బాధిత రైతుల వినతి

క్రోసూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని దొడ్లేరులో అప్పటి చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్‌లో గోల్డ్ అప్రైజర్ నాగార్జున చేతివాటం కారణంగా బంగారాన్ని కోల్పోయిన రైతులకు పరిహారంగా బంగారాన్ని మాత్రమే ఇవ్వాలని బాధిత రైతులు గురువారం డిమాండ్ చేశారు. ఈ మేరకు బాధిత రైతులతో కలసి గోల్డ్‌లోన్ బాధితుల రైతు సంఘం అధ్యక్షుడు మహమ్మద్ షా బ్యాంక్ మేనేజర్ శివశంకర్ నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. రెండున్నర సంవత్సరాల క్రితం తమ బంగారం మాయమైనప్పుడు పది గ్రాముల బంగారం రూ 70వేలు ఉందని, అది ఇప్పుడు రూ.1.30 లక్షలు ఉందని, ఇప్పటి ధర ప్రకారం పరిహారమైనా ఇవ్వండి, బంగారాన్ని ఐనా ఇప్పించాలని వారు కోరారు. 109మంది బాధిత రైతులకు ఇంకా బంగారం ఇవ్వాల్సిఉందని, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎక్కువ మంది రైతులు బంధువుల, స్నేహితుల బంగారాన్ని కూడా తెచ్చి బ్యాంకులో తనఖా పెట్టి లోన్లు తీసుకున్నారని, వారి పరిస్థితి అగమ్య గోచరంగా ఉందన్నారు. సమస్య పరిష్కారం కాకపోవటానికి బ్యాంక్ వారే కారణం కనుక 2023 ఖరీఫ్ సీజన్ నుంచి సమస్య పరిష్కారం అయ్యే వరకు రైతులకు వడ్డీ రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంక్ మేనేజర్ శివశంకర్ నాయక్ మాట్లాడుతూ రైతుల డిమాండ్‌ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం సమర్పించిన వారిలో కౌలు రైతు సంఘం అధ్యక్షులు తిమ్మిశెట్టి హనుమంతరావు, బాధిత రైతుల సంఘం కమిటీ సభ్యులు అబ్దుల్ రవూఫ్, ఈశ్వర్‌రెడ్డి, బత్తుల కోటేశ్వరమ్మ, సయ్యద్ జానీ, ఇమామ్‌షా తదితరులు పాల్గొన్నారు.



బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న బాధిత రైతులు



ర్యాలీ చేస్తున్న రవాణా శాఖ అధికారి రాంబాబు, నాగేశ్వరరావు

జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు మేలు

పిడుగురాళ్ల, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గింపుతో వాహన కొనగోలుదారులకు మేలు జరుగుతుందని పిడుగురాళ్ల రవాణా శాఖ అధికారి రాంబాబు తెలిపారు. గురువారం స్థానిక షోరూంలో కొనుగోలు చేసిన ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనదారులతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఒక వాహనం కొనుగోలుపై రూ.15 వేలకు పైగా తగ్గిందన్నారు. జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు భారీగా లబ్ధిచేకూరుతోందన్నారు. ర్యాలీలో రవాణా శాఖ అధికారి నాగేశ్వరరావు, టీవీఎస్ షోరూం చేగు రమేష్, వ్యాపారులు పాల్గొన్నారు.

రవాణా రంగానికి ఊతం



జీఎస్టీ తగ్గింపుపై రవాణాశాఖ నిర్వహించిన ర్యాలీ

అమరావతి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు నిర్ణయంతో రవాణా లాజిస్టిక్ రంగానికి ఊతం వచ్చినట్టైందని ఎంపీడీఓ పార్వతి అన్నారు. గురువారం అమరావతిలో రవాణా రంగానికి సంబంధించి ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీపై వాహనదారులకు తగ్గిన భారాన్ని తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జీఎస్టీ అధికారి షేక్ గౌషియా, ఎంవీఐ నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మంచినేని రాజా, గ్రామఅధ్యక్షుడు బూసియ్యాయాదవ్, టీడీపీ నాయకులు పోలిశెట్టి సాయిబాబు, ఆటోడ్రైవర్లు ర్యాలీలో పాల్గొన్నారు.

వివాహితను వేధించిన కేసులో వ్యక్తి అరెస్టు

మాచర్ల రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వివాహితను వేధించిన కేసులో నిందితుడిని గురువారం మాచర్ల పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కారంపూడి మండలం ఇనుపరాజుపల్లికి చెందిన కల్లకోకుల సోమశేఖర్ మాచర్ల పట్టణంలోని సాగర్ రోడ్డులో టీ-స్టాల్ నిర్వహించాడు. ఆ సమయంలో ఓ వివాహితతో పరిచయం పెంచుకున్నాడు. అయితే సదరు వివాహితను కొద్ది రోజులుగా సోమశేఖర్ వేధింపులకు గురి చేస్తున్నాడు. దీంతో సదరు వివాహిత మాచర్ల పట్టణంలో సోమశేఖర్‌పై ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సోమశేఖర్‌ను గురువారం అరెస్ట్ చేసి మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి నిందితునికి రిమాండ్ విధించారు.

మహిళలందరూ పౌష్టికాహారం తీసుకోవాలి

క్రోసూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మహిళలు ఆరోగ్యంగా ఉంటే అందరూ ఆరోగ్యంగా ఉన్నట్లేనని రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి వేగుంట రాణి అన్నారు. గురువారం క్రోసూరులో జరిగిన 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర నాయకురాలు దేవమ్మ సమావేశానికి హాజరయ్యారు. మార్కెట్‌యార్డు ఛైర్మన్ షేక్ జెరినీ బేగం మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం మహిళలకు మంచి ఆహారాన్ని అందజేస్తోందని, ప్రతి ఒక్కరు దీనిని ఉపయోగించుకోవాలన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో వెంకటరమణ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను మహిళా, శిశుసంరక్షణ కేంద్రాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ అత్తలకు, ఉత్తమ భర్తలకు సన్మానాలు చేశారు. చంటిపిల్లలకు అన్నప్రాశనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, ఎంపీపీ కోటయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి శ్యామ్‌సన్, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు మంగినేని లీలావతి, చల్లా అనూపకళ, నంబూరి విమలాదేవి తదితరులు పాల్గొన్నారు.



చంటి పిల్లలకు అన్నప్రాశనలు చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు, టీడీపీ నాయకులు

శ్రీశైలం మెడికల్ క్యాంపులో పాల్గొన్న డాక్టర్ శ్రీనివాస్

గురజాలటౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ గురువారం కర్నూలు జిల్లా శ్రీశైలంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపులో గురువారం గురజాల సీనియర్ వైద్యుడు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మెడికల్ క్యాంపులో పాల్గొనడం తనకెంతో గర్వంగా ఉందని అన్నారు.



మెడికల్ క్యాంపులో సిబ్బందితో డాక్టర్ శ్రీనివాస్

గణిత ఉపాధ్యాయుడు షరీఫ్‌కు సన్మానం

పెదకూరపాడు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గణిత ఉపాధ్యాయుడిగా 23 సంవత్సరాలుగా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన వ్యక్తి మస్తాన్‌షరీఫ్ అని కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్, కార్యదర్శి బీవీ లలిత బాబు అన్నారు. ఇటీవల ఏపీ ప్రైవేట్‌స్కూల్ అసోసియేషన్ డెమోక్రటిక్ ఆధ్వర్యంలో టీచర్స్ ఎక్స్‌లెన్సీ అవార్డును అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మాజీ ఎంఎల్‌సీ ఏఎస్ రామకృష్ణ, గుంటూరు మిర్చియార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావుల చేతుల మీదుగా అందుకున్నారు. ఆయనను పెదకూరపాడు కాకతీయ విద్యా సంస్థల ప్రాంగణంలో గురువారం డైరెక్టర్ శీలమనేని సాంబశివరావు, అధ్యక్షురాలు శీలమనేని ఇందిరాదేవి, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.



గణిత ఉపాధ్యాయుడు మస్తాన్ షరీఫ్‌ను సన్మానిస్తున్న లలిత బాబు, సాంబశివరావు తదితరులు

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

దుర్గి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని ఎంపీడీవో సుగుణ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్నాయని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

భవిష్యత్ కార్యాచరణపై వాసవీయన్లు కృషి చేయాలి

● మున్సిపల్ మాజీ ఛైర్మన్ నరసింహారావు

మాచర్ల రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్ కార్యాచరణపై వాసవీయన్లు కృషి చేయాలని మున్సిపల్ మాజీ ఛైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యాన వాసవీ క్లబ్ మాచర్ల చెన్నకేశవ, వాసవీ క్లబ్ లక్ష్మీ చెన్నకేశవ సభ్యులు రానున్న నూతన సంవత్సరంలో నిర్వహించనున్న సేవా కార్యక్రమాలపై సమావేశమయ్యారు. నరసింహారావు మాట్లాడుతూ ప్రతి ఆర్యవైశ్యుడు వాసవీ క్లబ్‌లో చేరి సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు భవనారి సత్యనారాయణ, కార్యదర్శి విజయలక్ష్మి, నరసింహారావు, తిరివీధి వెంకట నాగేశ్వరరావు, మేడం నాగేశ్వరరావు, ఓరుగంటి చెన్నకేశవరావు, మేడా వెంకటలక్ష్మిలను సన్మానించారు. కార్యక్రమంలో చుండూరు సత్యనారాయణ, గంగిశెట్టి రామలింగేశ్వరరావు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో వాసవీయన్లు

నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు ప్రత్యేక యాప్

● ఎక్సైజ్ సీఐ కె.బుజ్జిబాబు

రెంటచింతల, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): నకిలీ మద్యం నాణ్యతను గుర్తించడానికి ప్రత్యేకయాప్‌ను రూపొందించినట్లు గురజాల ఎక్సైజ్ సీఐ కొల్లా బుజ్జిబాబు చెప్పారు. గురువారం రెంటచింతలలోని పలు ప్రభుత్వ వైన్‌షాపులను తనిఖీ చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని ప్రతి ఒక్కరూ ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని మద్యం బాటిల్‌ను స్కాన్ చేస్తే మద్యం నాణ్యత తెలుసుకోవచ్చన్నారు. బెల్టుషాపులకు మద్యం సరఫరా చేస్తే వైన్స్ షాపుల లైసెన్సును రద్దుచేస్తామన్నారు. అలాగే నాటుసారా తెచ్చినా.. విక్రయించినా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తి వివరాలను గోప్యంగా ఉంచుతామని సీఐ భరోసానిచ్చారు.

ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు స్వాధీనం

సత్తెనపల్లి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): సత్తెనపల్లి పట్టణంలో మునిసిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు గురువారం పలు షాపులపై దాడులు చేసి నిషేధిత ప్లాస్టిక్ కవర్లను, గ్లాసులను ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఎవ్వరూ ప్రభుత్వం నిషేధించిన ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను విక్రయించరాదని కమిషనర్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్‌తో తయారు చేసిన పాలిథిన్ కవర్లు, సీసాలు, గ్లాసులు ఇలా 18 రకాల వస్తువులపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించిందన్నారు. 75 మైక్రాన్‌ల లోపు మందంగల ప్లాస్టిక్ వస్తువులను విక్రయించరాదన్నారు. పర్యావరణంపై ప్లాస్టిక్‌వ్యర్థాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. పట్టణ ప్రజలు కూడా ప్లాస్టిక్ కవర్లను వాడరాదని, మురుగు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయరాదని సూచించారు.



స్వాధీనం చేసుకున్న నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు

అయ్యప్ప స్వాములకు మహా అన్నదానం

దాచేపల్లి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): దాచేపల్లి నగర పంచాయతీలోని శ్రీలక్ష్మీ రంగనాయకస్వామి దేవస్థానంలో మహాఅన్నదాన కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం 40 రోజులపాటు కొనసాగుతుంది. దాతల సహకారంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి దాచేపల్లి మండలంలోని కూటమి నేతలంతా అధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి రోజు 5వందల మందికి పైగా స్వాములు ఈ మహా అన్నదానం, స్వామి పడిపూజా కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఆలయంలో భక్తుల రద్దీని తట్టుకొనేందుకు ఏర్పాట్లు చేశారు.



మండల దీక్షకు హాజరైన కూటమి నేతలు

గూగుల్ రాకతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం

బెల్లంకొండ, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గుగూల్ డేటా సెంటర్ విశాఖపట్నం రాకతో ఆర్థికవ్యవస్థ బలోపేతమవుతుందని రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి పీఎస్‌కే మస్తాన్‌షరీఫ్ పేర్కొన్నారు. బుధవారం బెల్లంకొండ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలోపేతం కావటంతోపాటు వ్యవసాయ, విద్య, వైద్యరంగాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు అక్కల వెంకటరామిరెడ్డి, కోర్ కమిటీ సభ్యులు వెన్నా సీతారామిరెడ్డి, ఓర్సు ఆనంద్, ఆసుల జగన్, గుడిసె కొండయ్య, నల్లమేకల లక్ష్మీనారాయణ, బెల్లంకొండ సర్పంచ్ జ్యోతి సముద్రం, సయ్యద్ జానీ, పీఎస్‌కే రసూల్, సుభానీ, రజాక్, కందుల వెంకటేష్, కొండవీటి అహమ్మద్ పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాలకు అనుమతి తప్పనిసరి

క్రోసూరు, రాజుపాలెం, అమరావతి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా బాణసంచా దుకాణాలు నిర్వహించుకోవాలంటే ఆర్డీవో అనుమతి తప్పనిసరని క్రోసూరు, రాజుపాలెం, అమరావతి తహసీల్దార్‌లు వేముల నాగరాజు, సరోజ, డానియేలు గురువారం ప్రకటనలో తెలిపారు. విక్రయదారులు ఆర్డీవోకి అర్జీ సమర్పించి లైసెన్స్ పొందాలన్నారు. రిటైల్ వ్యాపారస్తులు తహసీల్దార్, సీఐ, ఫైర్ డిపార్ట్‌మెంట్, గ్రామ పంచాయతీ కేటాయించిన స్థలంలోనే విక్రయాలు జరుపుకోవాలన్నారు. లైసెన్స్‌లేకపోయినా బహిరంగ ప్రదేశాల్లో బాణసంచా విక్రయించినా క్రిమినల్ కేసులు నమోదుచేస్తామన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి మేలు

పెదకూరపాడు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎన్‌డీఏ ప్రభుత్వం జీఎస్టీని తగ్గించ డం వల్ల ప్రతి కుటుంబానికి ప్రయోజనం కలుగుతుందని తెలు గురైతు జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు అన్నారు. మండలంలోని తమ్మవరం, కాశిపాడు, బలుసుపాడు గ్రామాల్లో గురువా రం సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ గల్లా బాబూరావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ వడ్లమూడి అప్పారావు, తెలుగుయువత మండల అధ్యక్షుడు గల్లా శివనాగరాజు, టీడీపీ మండల నాయకులు షేక్ ముంతాజ్, మద్దినేని వెంకట సత్యనారాయణ, ఘంటా పాపయ్య, షేక్ కరిముల్లా, ఏటుకూరి అరవింద్, షేక్ చంద్రబాబు, కరిముల్లా, సర్పంచ్ నల్లమేకల సాంబశివరావు, ఇరుకులపాటి అబ్బయ్య పాల్గొన్నారు.



కరపత్రాలతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న టీడీపీ శ్రేణులు ఆంజనేయులు, సుబ్బారావు, బాబూరావు తదితరులు

నక్కను మింగిన కొండ చిలువ

దాచేపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): నక్కను మింగిన కొండ చిలువను చూసి గొర్రెల కాపర్లు భయాందోళన చెందారు. గురువారం తంగెడలో కృష్ణానది సమీపంలోని కయ్యల వద్ద జీవాల కాపర్లు సంచరిస్తున్నారు. నది ఒడ్డున నీరు తాగటానికి వచ్చిన నక్కను అక్కడే మాటు వేసిన కొండచిలువ నోట వేసుకొని మింగింది. ఈ సంఘటనను చూసిన జీవాల కాపర్లు భయంతో తమ మందను నదీ తీర ప్రాంతానికి దూరంగా తరలించారు. కొండచిలువ సుమారు 20 అడుగుల పొడవు ఉందని వివరించారు. స్థానికులు వచ్చి చూసేలోగా కొండచిలువ నక్కతో సహా నదిలోకి వెళ్ళిపోయింది.

ఎన్‌జీవో సంఘ నూతన కమిటీ

పిడుగురాళ్ల, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్ల తాలుకా ఏపీఎన్‌జీవో అసిసోయేషన్ అధ్యక్షుడిగా దామర్ల పట్టాభి ఎన్నికయ్యారు. గురువారం పిడుగురాళ్ల ఎన్‌జీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి బి.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో నూతన కమిటీ ఎంపిక జరిగింది. కార్యదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారిగా జయపాల్, సహాధ్యక్షుడు ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షులుగా పి.శాంతమ్మ, స్వామినాయక్, ఎ.సోమయ్య, సహాయకార్యదర్శులుగా ఎస్‌కే కాశీం, అజారుద్దీన్, విజయశాస్త్రీ, మహిళా కార్యదర్శిగా రోజారాణిని ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథులుగా ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగుల్ షరీఫ్, హడ్‌కో కమిటీ జిల్లా ఛైర్మన్ రామకృ ష్ణ, కన్వీనర్ నాగేశ్వరరావు, ఆనంద్‌బాబు, మహ్మద్ ఖాశీం, అ ప్పారావు పాల్గొన్నారు.



నూతనంగా ఎంపికైన ఎన్‌జీవో సంఘం సభ్యులు

నమో..జోష్


ప్రధాని సభలో ముస్లిం మహిళలు


సభకు బస్సులు ఇలా...


మోదీతో చంద్రబాబు, పవన్









'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరిట కర్నూలులో గురువారం జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన విజయవంతమైంది. శ్రీశైలం మల్లికార్జున స్వామి, భ్రమరాంబికాదేవి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం ఆయన తిరిగి కర్నూలుకు చేరుకున్నారు. ప్రధానితో పాటు సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ రావడంతో కూటమి శ్రేణులు భారీగా తరలివచ్చాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో సభాప్రాంగణం నిండిపోయింది. ఓర్వకల్లు మండలం కర్నూలు-నంద్యాల జాతీయ రహదారి పక్కన నన్నూరు రాగమయూరి వెంచర్‌లో ఏర్పాటు చేసిన ప్రధాని సభకు దాదాపు 3 లక్షల మందికి పైగా ప్రజలు తరలివచ్చారు. వేలాది వాహనాల్లో తరలి రావడంతో కర్నూలు కిక్కిరిసిపోయింది. ఇక సభావేదిక వద్ద తెలుగుదేశం పార్టీ యువత కదనోత్సాహం... జనసైనికుల ఆనందం.. బీజేపీ శ్రేణుల కోలాహలం.. వెరసి ప్రధాని సభ సూపర్ సక్సెస్ అయింది.

- కర్నూలు (ఆంధ్రజ్యోతి)


శివాజీ స్ఫూర్తి కేంద్రంలో మోదీ


సభలో ఉప్పొంగిన దేశభక్తి


సభలో టీడీపీ మహిళా నేతలు






పొలాల వెంబడి పరుగులు

జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మరింత మేలు

• కలెక్టర్ తమీమ్ అన్సారియా • గుంటూరులో తగ్గింపు ధరలపై ఎగ్జిబిషన్, సేల్ ప్రారంభం

గుంటూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా కుదించిన పన్ను శ్లాబులతో ప్రజలకు మరింత మేలు కలుగుతుందని కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గుంటూరులోని ఏసీ కళాశాల ఆడిటోరియం హాల్లో జీఎస్టీ తగ్గింపు ధరలపై ప్రదర్శన, అమ్మకాలను కలెక్టర్ అన్సారియా, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, కమిషనర్ పులి శ్రీనివాసులు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. జీఎస్టీ తగ్గింపు ధరలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జీఎస్టీ తగ్గింపు ధరలపై అవగాహన కార్యక్రమాలను మన రాష్ట్రంలోనే నిర్వహించేలా సీఎం నిర్ణయించడం సంతోషదాయకమన్నారు. సచివాలయ స్థాయి నుంచి ఈ కార్యక్రమాలు జరిగాయన్నారు. రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, వైద్య కేంద్రాలు తదితర అన్ని శాఖల క్షేత్ర స్థాయిలో నిర్వహించామన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు స్లాబ్‌లుగా ఉన్న జీఎస్టీని రెండు స్లాబ్‌లుగా తగ్గించిందని చెప్పారు. జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా రూ.8వేల కోట్ల నష్టం వస్తున్నప్పటికీ.. ప్రజా సంక్షేమం, అభివృద్ధి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం దీన్ని బలపరుస్తుందన్నారు. ప్రతి కుటుం బానికి నెలకు రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ఆదా అవుతుందన్నారు. ధరలు తగ్గలేదని పిర్యాదులు రాకూడదని వ్యాపార వర్గాలకు సూచించారు. పిర్యాదులు స్వీకరణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. డిప్యూటీ మేయర్ షేక్ సజీల, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, జీఎస్టీ జాయింట్ కమిషనర్ గీతామాధురి మాట్లా డుతూ ప్రతి వస్తువుపై జీఎస్టీ ధరల తగ్గుదల గమనించాలని ప్రజలను కోరారు. ధరలపై అనుమానాలున్నా వెంటనే ఫిర్యాదు చేయవచ్చని తెలి పారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జీఎంసీ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, జీఎస్టీ సహాయ కమిషనర్ ఆర్.అనసూయ, మల్లికార్జునరావు, కార్పొరేటర్ సమత, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.విజయలక్ష్మి, ఏసీ కళాశాల ప్రిన్సిపాల్ మోజెస్ తదితరులు పాల్గొన్నారు.


ఏసీ కళాశాల ఆడిటోరియం ప్రాంగణంలో ప్రదర్శన, అమ్మకాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ అన్సారియా, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు

19 వరకు ప్రదర్శన....అమ్మకాలు

సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ గుంటూరు ఉత్సవ్‌లో భాగంగా ఏసీ కళాశాల ఆడిటోరియంలో గురువారం నుంచి 19వ తేదీ వరకు ప్రదర్శన, అమ్మకాలు జరుగనున్నాయి. ఉత్సవ్ ప్రత్యేక లోగో తయారు చేశారు. పచ్చళ్ళు, పొడులతో సహా గృహోపకరణాలు, క్రీడా పరికరాలు, జిమ్, సోలార్, బుక్స్ స్టేషనరీ, కెమిస్ట్ డ్రగ్గిస్ట్, వ్యవసాయ పరికరాలు, పురుగు మందులు, అన్ని రకాల ఎలక్ట్రానిక్స్ వస్తువులు, వాహనాలు, ట్రాక్టర్లు తదితర దాదాపు 70 స్టాల్స్ ఏర్పాటు చేశారు. గుంటూరుకు చెందిన అక్షయ గో నిధి సంస్థ ఏర్పాటు చేసిన ప్రకృతి సహిత సామగ్రి పలువురిని ఆకర్షించింది.

రూపాయికే.. ఇంటి ప్లాను

పేద, మధ్య తరగతికి వెసులుబాటు
అవగాహనపై అధికారుల నిర్లక్ష్యం

పట్టణాలు, నగరాల్లో పేద, మధ్య తరగతి ప్రజలు సొంతింటి కల సాకారం చేసుకునేందుకు.. కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇంటి నిర్మాణ ప్లాను కోసం కాళ్లరిగేలా తిరగనవసరం లేకుండా.. వివిధ అనామక ఖర్చుల కింద రూ.వేలల్లో భరించాల్సిన అవసరం లేకుండా.. విముక్తి కల్పించింది. 50 చదరపు మీటర్ల సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకొనేందుకు చెల్లించాల్సిన ప్లాన్ రుసుం ఎత్తి వేసింది. రూపాయి చెల్లిస్తే అనుమతులు మంజూరు చేసేలా పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సత్తెనపల్లి పట్టణంలో 50 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మూడు నాలుగు వందలకు పైగా పక్కా గృహాలు ఉన్నాయి.

సత్తెనపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఇంటి నిర్మాణదారుడు ప్లాన్ కోసం ఆన్‌లైన్‌లో స్థలం, పత్రాలు, ఆధార్ కార్డు, లింకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లు, ఈసీ, మార్కెట్ విలువ, అఫిడవిట్, ఇతర వివరాలను నమోదు చేయాలి. అనంతరం రూపాయి చెల్లిస్తే పురపాలక సంఘం ప్రణాళిక విభాగంలో అధికారులు వాటిని పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారు.

గత ప్రభుత్వంలో చార్జీల మోత

గత వైసీపీ ప్రభుత్వంలో ఇంటి నిర్మాణ అనుమతి రుసుం, దరఖాస్తు చార్జీలు, ట్రీ గార్డు, ఇంకుడు గుంత, ఆ ప్రాంత అభివృద్ధి చార్జీల పేరుతో రూ.15వేలు నుంచి రూ.20వేల వరకు వసూలు చేసే వారు. ఇంటికి 30 అడుగుల రహదారి ఉంటేనే ప్లాన్‌కు అనుమతి లభించేది. లేకుంటే తన స్థలంలోని 30 అడుగులను ఆయా పురపాలక సంఘానికి దాఖలు పరుస్తూ తన సొంత ఖర్చులతో రిజిస్ట్రేషన్ చేయిస్తే ప్లాన్ మంజూరు చేసే వారు. కూటమి ప్రభుత్వం నిబంధనలను సవరించింది.

నిస్తేజం వీడేదెన్నడూ?

ఐతే ఈ పథకం అమలు ప్రారంభించి కొద్ది నెలలు అవుతుంది. అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించక పోవడంతో పథకం అమలు ప్రశ్నార్థకంగా మారింది. దీని పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన లేదు. సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో దీని పై ప్రచారం చేసి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


సత్తెనపల్లి ఏరియల్ వ్యూ

నకిలీ మద్యం గుట్టు ఇక రట్టు!

• మందుబాబుల చేతిలో మద్యం వివరాలు
• మొబైల్ యాప్‌తో అసత్య ప్రచారాలకు ప్రభుత్వం చెక్


ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌పై మద్యం షాపు నిర్వాహకులకు అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సీఐ విజయకుమార్

సత్తెనపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ములకల చెరువులో కల్తీ మద్యం తీగ లాగితే రాష్ట్రమంతా కదలింది. నకిలీ మద్యం గుట్టు విప్పేందుకు ప్రభుత్వం ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌ను తీసుకు వచ్చింది. మద్యం బాటిల్‌పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా అసలా?, నకిలా అనేది గుర్తించవచ్చు. ఈ యాప్ గురించి సత్తెనపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బార్, వైన్ షాపుల వ్యాపారులకు ఎక్సైజ్ సీఐ విజయకుమార్ అవగాహన కల్పించారు. కల్తీ మద్యాన్ని అరికట్టేందుకు, మరో వైపు లిక్కర్ షాపులు, బార్ల వద్ద నాణ్యమైన మద్యం విక్రయాలకు ఈ యాప్ దోహద పడుతుంది. మద్యం బాటిల్స్‌పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయించాలి.

యాప్‌ను ఇలా వాడాలి

సెల్ ఫోన్‌లోని ప్లే స్టోర్‌లోకి వెళ్లి ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇన్‌స్టాల్ చేశాక రెండు ఎంపికలు కన్పిస్తాయి. ఒకటి వినియోగ దారుల కోసం, మరొకటి మద్యం దుకాణాల నిర్వాహకుల కోసం. వినియోగ దారుడు ఐఎంఎల్ లిక్కర్ బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలి. ఆ తర్వాత వెరిఫై ప్రొడక్ట్‌ను ఎంపిక చేయగానే మద్యం బాటిల్ పై ఉన్న బ్యాచ్ నంబరు, ఎక్కడ తయారైంది.. ఎటు నుంచి వచ్చింది.. బ్రాండ్ పేరు, ధర వివరాలన్నీ స్కాన్ పై డిస్‌ప్లే అవుతుంది. ఒక వేళ అది నకిలీ మద్యం అయితే డిటెయిల్స్ నాట్ ఫౌండ్ కన్పిస్తుంది. ఈ యాప్‌లోని సమాచారం జిల్లా కేంద్రంలోని అధికారులకు, రాష్ట్రస్థాయి అధికారుల డేటా బేస్‌కు వెళ్తుంది.

ఇకపై అబద్ధపు ప్రచారం చేయలేరు

ఇకపై మద్యం దుకాణాల్లో నకిలీ మద్యం ఉందనే అపోహలు, వదంతులు సృష్టించ లేరు. ప్రభుత్వం, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌పై అబద్ధాలు ప్రచారం చేసే అవకాశాలు ఉండవు. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అసలు మద్యం కొనుగోలు చేయాలి. ఎవరైనా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవు.

పీ విజయకుమార్, ఎక్సైజ్ సీఐ, సత్తెనపల్లి

పెదకాకాని శివాలయంలో.. కార్తీక మాస ఏర్పాట్లు

పెదకాకాని, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా శైవక్షేత్రాల్లో అత్యంత ప్రసిద్ధిగాంచిన పెదకాకాని భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 22 నుంచి నవంబరు 20 వరకు కార్తీక మాస పూజలు జరుగుతాయని ఆలయ ఉప కమిషనర్ జి.లీలాకుమార్ గురువారం తెలిపారు. స్వామి వారికి కార్తీక మాసంలో.. ఉదయం 8.30 నుంచి సాయంత్రం 7 గంటల వరకు రుద్రాభిషేకాలు, చండీ హోమం, అష్టోత్తర తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నిత్య పరోక్షసేవ అభిషేక పథకానికి భక్తులు రూ.1,000 చెల్లించి పాల్గొనవచ్చన్నారు. కార్తీక మాసం అనంతరం స్వామి వారి ప్రసాదం పోస్టు ద్వారా భక్తుల చిరునామాకు అందజేయడం జరుగుతుందన్నారు. ఆది, సోమ వారాల్లో.. పౌర్ణమి రోజు మినహా ప్రత్యేక క్యూలైను ద్వారా స్వామి వారి దర్శనానికి అనుమతి స్తామని ఆలయ ఉప కమిషనరు లీలాకుమార్ తెలిపారు. ప్రత్యేక క్యూ లైన్లు, శానిటేషన్, పోలీసు, అగ్నిమాపక, వైద్య, విద్యుత్, గ్రామ పంచాయతీ తదితర శాఖల సహకారంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.


ప్రత్యేక అలంకరణలో పెదకాకాని మల్లేశ్వర స్వామి

నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి

• రాజధానిలో ఏడీసీ సీఎండీ లక్ష్మీపార్థసారథి పర్యటన


తుళ్లూరు, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) చైర్‌పర్సన్ మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి ఇంజనీరింగ్, గుత్తేదారులను ఆదేశించారు. గురువారం సీడ్ యాక్సెస్ రోడ్డు పొడిగింపు పనులను ఉండవల్లి వద్ద ఆయన పరిశీలించారు. కృష్ణా వెస్ట్రన్ కెనాల్ వద్ద జరుగుతున్న నిర్మాణ పనులను త్వరతగతిన పూర్తిచేయాలని ఎన్‌సీసీ సంస్థ ప్రతినిధులకు సూచించారు. పెనుమాక వద్ద 190 ఎకరాల్లో ప్రారంభించిన రిజర్వాయర్ పనులను పరిశీలించారు. 0.1 టీఎంసీ సామర్థ్యం కలిగిన ఈ రిజర్వాయర్‌లో కొండవీటివాగు, పాలవాగు ద్వారా వచ్చే నీటిని నిల్వ చేయనున్న నేపథ్యంలో.. శీఘ్రంగా అందుబాటులోనికి తీసుకురావాలని ఎంవీఆర్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. అబ్బరాజుపాలెం, నేలపాడు వద్ద జరుగుతున్న జోన్ - 5డీ, జోన్ -3 ఎల్పీఎస్ లే అవుట్ నిర్మాణాల పనులను పరిశీలించారు. ఎల్పీఎస్ లే అవుట్లలో జరుగుతన్న అంతర్గతర రోడ్లు, డ్రెయినేజీ, బఫర్ జోన్ల వంటి ముఖ్యమైన మౌలిక వసతుల అభివృద్ధి వంటి పనులను త్వరితగతిన పూర్తిచేసి రైతులకు అందుబాటులోనికి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఏడీసీ చీఫ్ ఇంజినీర్లు బి.నరసింహమూర్తి, సీహెచ్ ధనుంజయ, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.


రైతుల ఎల్పీఎస్ లేవుట్‌లలో పనులను పరిశీలిస్తున్న ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారథి

ప్రకాశం బ్యారేజి వద్ద కొనసాగుతున్న వరద ఉధృతి

• దిగువకు 36,250 క్యూసెక్కులు • డెల్టా కాలువలకు 13,354 క్యూసెక్కులు

తాడేపల్లి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన వున్న పులిచింతల ప్రాజెక్టుతోపాటు బ్యారేజి ఎగువన ఉన్న మున్నేరు, వెలగలేరు, కీసర తదితర ప్రధాన వాగుల నుండి 49,604 క్యూసెక్కుల వరద నీరు గురువారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్టు ఇరిగేషన్ జేఈ రాజేష్ తెలిపారు. బ్యా రేజీ రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా దిగువకు 36,250 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టా కాలువకు 7646 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 5527 క్యూసెక్కులు వదులు తుండగా, గుంటూరు ఛానల్ కాలువకు 181 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.


ప్రకాశం బ్యారేజి దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు

1.0183 ఎంయూల విద్యుదుత్పత్తి

రెంటచింతల,అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన రెండు యూనిట్ల ద్వారా బుధవారం అర్ధరాత్రి 12 గంటల వరకు 1.0183 ఎంయూల విద్యుదుత్పత్తి జరిగినట్లు ఎస్‌ఈ కె.వెంకటరమణ,ఈఈలు సుబ్రహ్మణ్యం,నాగరాజులు చెప్పారు.ప్రాజెక్టుకు వున్న 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 4 గేట్లను 1.5 మీటర్ల మేర ఎత్తి 28,344 క్యూసెక్కులు,టేల్ రేస్ ఛానల్ ద్వారా 8591 క్యూసెక్కులు మొత్తంగా 36,935 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నామన్నారు.ఎగువన వున్న సాగర్ నుంచి 33,698 క్యూసెక్కుల నీరొస్తుందన్నారు.రిజర్వాయర్‌లో 75.50 (పూర్తిస్థాయి) మీటర్లమేర నీరుండగా ఈ నీరు 7.080 టీఎంసీలకు సమానమన్నారు.

మూతపడిన నాగార్జున సాగర్ క్రస్ట్‌గేట్లు

విజయపురిసౌత్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు వరద నీరు తగ్గుముఖం పట్టడంతో ప్రాజెక్ట్ అధికారులు గురువారం ప్రాజెక్ట్ క్రస్ట్‌గేట్లను మూసివేశారు. కాగా సాగర్ జలాశయం నీటిమట్టం 589.30 అడుగులు ఉంది. ఇది 309.95 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10,040 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7852 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 34,713 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1200 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 53,805 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 53,805 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.



పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11226, 99854 11220
99852 07026

నాదెండ్ల తహసీల్దార్‌గా కుటుంబరావు బాధ్యతల స్వీకారం

నాదెండ్ల, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): నాదెండ్ల తహసీల్దార్‌గా వైవీపీ కుటుంబరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న చంద్రశేఖర్ నెల రోజుల క్రితం బదిలీపై అచ్చంపేటకు వెళ్లారు. కుటుంబరావు అసెంబ్లీ ఎన్నికల ముందు యడ్లపాడు తహసీల్దార్‌గా వ్యవహరించారు. బాధ్యతలు స్వీకరించిన కుటుంబరావుకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.


తహసీల్దార్ కుటుంబరావు

రేపు మండల సర్వసభ్య సమావేశం

నూజెండ్ల, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండల సర్వసభ్య సమావేశం 18వ తేదీ ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో పీ ఉమాదేవి గురువారం తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన జరిగే మండల సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

నేడు ప్రత్తిపాటి క్యాంప్ కార్యాలయంలో గ్రీవెన్స్

చిలకలూరిపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9.30 గంటలకు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ కార్యాలయం నుంచి తెలిపారు. ప్రజా సమస్యలకు నేరుగా ఎమ్మెల్యేకు తెలియచేయవచ్చునని పేర్కొన్నారు.

తెగిపడిన విద్యుత్ తీగెలు

చిలకలూరిపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రిజిస్ట్రార్ ఆఫీసు రోడ్డులో మోడరన్ షాపింగ్ మాల్ వద్ద గురువారం మధ్యాహ్నం విద్యుత్ మెయిన్ లైన్ తీగలు తెగిపడ్డాయి. ఆ సమయంలో వాటి కింద ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కొంతసేపటి తర్వాత విద్యుత్ శాఖ సిబ్బంది అక్కడకు చేరుకొని సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేశారు.

నేడు పెన్షనర్ల భవనంలో నేత్ర వైద్య శిబిరం

చిలకలూరిపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో నరసరావుపేట డాక్టర్ రామలింగారెడ్డి మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి ఫైర్ స్టేషన్ రోడ్డులో ఉన్న పెన్షనర్ల భవనంలో కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు గురువారం తెలిపారు. ఆరోగ్య శ్రీ కార్డు, హెల్త్ కార్డు ఉన్న వారికి అన్ని రకాల కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి: ఎస్టీయూ

చిలకలూరిపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎస్టీయూ నాయకులు ఎంఈవో బి.సత్యనారాయణసింగ్‌కు గురువారం వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో మేకల కోటేశ్వరరావు, బొంతా రవి, షేక్ మస్తాన్‌వలి, రమణ నాయక్, పోటు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వితంతువులకు ప్రత్యేక పథకాలు లేవు: తహసీల్దార్ వేణుగోపాలరావు

నరసరావుపేట రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వితంతువులకు ప్రత్యేక పథకాలు ఉన్నాయంటూ చేస్తున్న ప్రచారాలను నమ్మవద్దని నరసరావుపేట తహసీల్దార్ వేణుగోపాలరావు వెల్లడించారు. శుక్రవారం తహసీల్దార్ మాట్లాడుతూ రూ.2వేలు ఇస్తే రూ.20వేలు ఇప్పిస్తానని చెబుతూ మోసగిస్తున్నారని వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నిత్యం పదుల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని లేని పథకానికి దరఖాస్తులు రావడంపై రెవెన్యూ కార్యాలయ అధికారులు, సిబ్బంది విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

నలుగురి బైండోవర్

బొల్లాపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాల మేరకు నాన్ డ్యూటీ పెయిడ్ మద్యంకు సంబంధించిన కేసులోని నలుగురిని గురువారం బొల్లాపల్లి తహసీల్దార్ ఏ సుధాకర్ వద్ద బైండోవర్ చేశారు. మండలంలోని మర్రిపాలెం, అయ్యన్నపాలెంకు చెందిన వారిని బైండోవర్ చేసినట్టుగా ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసరాలు పంపిణీ

యడ్లపాడు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకుని నరేంద్ర సువర్ణకుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలకలూరిపేటలోని శ్రీసాయి ప్రశాంతి వృద్ధుల ఆశ్రమానికి నిత్యావసరాలు అందజేశారు. గురువారం ఆశ్రమంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు సువర్ణకుమారి 25 కేజీల బియ్యం, నూనెలు, పప్పులు, పండ్లు ఆశ్రమ నిర్వాహకులు అమీనాకు అందజేశారు.

ఈశ్వర్‌లో ప్రాంగణ ఎంపికలు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో క్యూస్పైడర్స్ సంస్థ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ జీ నాగమల్లేశ్వరరావు గురువారం తెలిపారు. ఇంటర్వ్యూలో 214మంది విద్యార్థులు పాల్గొనగా 21మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు వార్షికవేతనం రూ.5.50 లక్షలు ఉంటుందని ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ షేక్ ముజీర్ తెలియజేశారు. కార్యక్రమంలో క్యూస్పైడర్స్ కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ తేజస్విని, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమ పాల్గొన్నారు.

ఎన్ఈసీలో ఎన్‌సీసీకి ఎంపికలు

నరసరావుపేట రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) స్థానిక నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజ్‌లో గురువారం ఎన్‌సీసీ కాడెట్ల ఎంపిక కార్యక్రమం గురువారం నిర్వహించారు. దాదాపు 1000 మంది విద్యార్థులు హాజరవ్వగా వీరిలో 80 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ ఎంపికలు 23 (ఏ) ఆంధ్రప్రదేశ్ బెటాలియన్ 5 కంపెనీ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో, కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వర్లు, 23 (ఏ) సుబేదార్ మొహమ్మద్ సబూర్, హవల్దార్ మేజర్ పి.రమేష్, కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ ఎం. రాజేష్‌బాబు, పీడీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నరసరావుపేట మండలానికి 56 మినీ గోకులాలు మంజూరు

నరసరావుపేట రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగంలో రైతులకు కుటుంబ పోషణకు, చిన్న చిన్న వ్యవసాయ పెట్టుబడులకు పాడి పశువులు ఆర్థికంగా ఎంతగానో ఉపయోగపడతాయని ఉపాధి హామీ ఏపీఎం కోటేశ్వరరావు తెలిపారు. నరసరావుపేట మండలంలోని 26 గ్రామ పంచాయతీల పరిధిలోని 30గ్రామాల్లో రైతులకు 56 మినీ గోకులాలు మంజూరయ్యాయని పశుపోషణ చేసుకునే పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రెండు పశువులు ఉన్న వారికి షెడ్డు ఖర్చు రూ.1,50,000, ప్రభుత్వ రాయితీ రూ.1,35,000, రైతు వాటా రూ.11,500, నాలుగు పశువులు ఉన్నవారు షెడ్డు ఖర్చు రూ.1,85,00 ప్రభుత్వ రాయితీ రూ.1,66,500, రైతు వాటా రూ.18,500, 6 పశువులు ఉన్న వారు షెడ్డు ఖర్చు రూ.2,00,000, ప్రభుత్వ రాయితీ 1,85,000, రైతు వాటా 20,000 ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 22వ తేదీ నాటికి పేర్లు నమోదు చేసుకుని నిర్మాణాలను ప్రారంభించని వారి పేర్లను తొలగించి నూతనంగా కట్టుకునే వారికి అవకాశం కలిగించడం జరుగుతుందని తెలిపారు.


నిర్మాణం పూర్తయిన మినీ గోకులం షెడ్డు

ఉపాధ్యాయ ఉద్యోగం వృత్తి కాదు.. బాధ్యత

● యూటీఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు
● నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు పంపిణీ


ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లను పంపిణీ చేస్తున్న ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు తదితరులు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఉద్యోగం వృత్తి కాదని, నవ సమాజాన్ని తయారు చేసే బాధ్యత అని యూటీఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు అన్నారు. గురువారం నరసరావుపేట పట్టణంలో మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో యూటీఎఫ్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 2025 డీఎస్సీ నూతన ఉపాధ్యాయులు 46మందికి సర్వీసు రిజిస్టర్లు పంపిణీ చేశారు. ఎస్ఆర్‌లతో పాటుగా అవసరమైన ప్రోఫార్మా అందజేశారు. ఈ సందర్భంగా ఎం.మోహనరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగం కోసం తపస్సుచేసి, ఎన్నో అవరోధాలను అధిగమించి విజయాన్ని సాధించిన నూతన ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలిపారు. మన ప్రభుత్వ బడికి వచ్చే పిల్లలు తల్లిదండ్రులు రోజువారీ పనిచేస్తేగాని జీవనం గడవదని, తల్లిదండ్రుల బాధ్యత కూడా ఉపాధ్యాయులుగా మనమే తీసుకొని పిల్లల క్షేమాన్ని చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కే ఉషశౌరిరాణి, టీ వెంకటేశ్వర్లు, ఆడిట్ కమిటీ సభ్యుడు గొడుగు ఆంజనేయులు, పట్టణ శాఖ అధ్యక్షుడు ఎల్.పూర్ణచంద్రరావు, గౌరవ అధ్యక్షుడు ఓ కోటేశ్వరరావు, అబ్దుల్ నయీమ్, హైదర్‌వలి, కేవీ నాగయ్య, టీ ఏడుకొండలు, సునీత, మౌలాబీ, టీ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు. సర్వీస్ రిజిస్టర్‌లు ఇవ్వడానికి సహకరించిన వో సాంబయ్య, కే ఉషశౌరిరాణి, టీ ఏడుకొండలు, కే వెంకటేశ్వరరావు, ఎం.సునీత, బీ స్వరాజ్యలక్ష్మి, బీ సునందన దేవిలను యూటీఎఫ్ ప్రదాన క్యాదర్శి ఎం.మోహనరావు అభినందించారు.

కర్నూలు సభలో పాల్గొన్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా నున్నూరు వద్ద నిర్వహించిన సూపర్ జీఎస్‌టీ, సూపర్ సేవింగ్స్ సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం హాజరయ్యారు. ఆయనతో పాటు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న ఈ సభ విజయవంతం అయిందన్నారు.


సభలో పాల్గొన్న ఎమ్మెల్యే అరవిందబాబు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన ర్యాలీ

చిలకలూరిపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై రవాణా శాఖ, జీఎస్టీ అధికారుల ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొని సూపర్ సేవింగ్స్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రతి కుటుంబానికి ధరల భారం తగ్గిందని, ఆటో మొబైల్ రంగాల్లో పనిచేసే కార్మికులకు, డ్రైవర్లకు ఎంతోమేలు కలిగిందని వివరించారు. మునిసిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు, ఆర్టీఏ గోపాల్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం

వినుకొండ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని విద్యావికాస్ స్కూల్‌లో ప్రపంచ ఆహార దినోత్సవం, స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, బహిరంగ మలవిసర్జన నివారణ, సింగిల్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలు, ఆహార ఉత్పత్తి చేయడంలో ఎదుర్కోవాల్సిన సవాళ్ల తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీపావళి పండుగ సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించకుండా స్వచ్ఛ దీపావళి జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తిరుమలశెట్టి బాలయ్య, ప్రాన్సిపాల్ ఎం. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



బొల్లాపల్లి జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న గీతం విద్యా సంస్థల ప్రతినిధి రమేష్

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

బొల్లాపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల కేంద్రమైన బొల్లాపల్లి జడ్పీ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు వినుకొండ గీతం విద్యా సంస్థల ప్రతినిధి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వినుకొండ గీతమ్స్ మహిళా కళాశాల తరుపున రూ.12వేలు విలువ చేసే స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు ఉచితంగా అందజేశామన్నారు. విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోవటానికి వీలుగా ఆరు సబ్జెక్టుల పుస్తకాలను రూపొందించామన్నారు. అనంతరం రమేష్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో కే పార్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఎంరెడ్డి డిప్లొమా విద్యార్థులకు ప్రతిష్టాత్మక సంస్థలలో ఇంటర్న్‌షిప్

నరసరావుపేట టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి):ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోని డిప్లొమా విద్యార్థులకు ప్రతిష్టాత్మక సంస్థలలో ఇంటర్న్‌షిప్‌కు అవకాశాలు వచ్చాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కే కృష్ణారెడ్డి గురువారం తెలిపారు. హైదరాబాద్‌లోని ఎనర్జిస్ ప్రైవేట్ లిమిటెడ్, రాడియెంట్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిసల్యూట్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఇంటర్న్‌షిప్‌కు అవకాశాలు లంభించాయన్నారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి ఆట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ మల్లికార్జున, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.


కవి కరిముల్లాను సన్మానిస్తున్న నిర్వాహకులు

కవి కరిముల్లాకు అబ్దుల్ కలాం సేవా పురస్కారం

వినుకొండ టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన కవి కరిముల్లాకు మాచర్లలో జరిగిన ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమంలో అబ్దుల్ కలాం సేవా పురస్కార ప్రదానం చేశారు. అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షుడు పాషావలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మద్రాస్ యూనివర్శిటీ తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.సంపత్‌కుమార్ కరిముల్లాను ఘనంగా సత్కరించి పురస్కారం అందజేశారు. ఇప్పటివరకు 20అరుదైన పుస్తకాలు రాసి కరిముల్లా కవిగా మంచి గుర్తింపు సాధించారు. ఆయన రాసిన పుస్తకాల్లో విశ్వవిద్యాలయాల్లో ఎంఏ తెలుగు విద్యార్థులకు పాఠ్యాంశాలుగా ఉన్నాయని, ఆంగ్ల, కన్నడ, హిందీ, ఒరియా, ఉర్దూ భాషల్లో అనువదించబడి మంచి ప్రాధాన్యం సంతరించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● ప్రధానోపాధ్యాయురాలు ఎంబీ రత్నకుమారి


విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందజేస్తున్న దాతలు

నరసరావుపేట రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పాఠశాల అభివృద్ధికి దాతలు అందజేస్తున్న సహకారం అభినందనీయమని దాతలు అందజేస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు ఎంబీ రత్నకుమారి తెలిపారు. నరసరావుపేట మండలం జొన్నలగడ్డలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన వున్నం ద్రాక్షావతి జ్ఞాపకార్థం కుమార్తె వున్నం వెంకట లక్ష్మీకుమారి మధ్యాహ్న భోజనం ప్లేట్లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గుమ్మడిదల వెంకాయమ్మ, ఉపాధ్యాయులు కె.శారదశ్రీ, జి.శ్రీనివాసరావు, కె.పుష్పావతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యం మెరుగునకు ప్రత్యేక చర్యలు

● మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణకుమారి

నరసరావుపేట రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.కృష్ణకుమారి తెలిపారు. మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో గురువారం గ్రీన్ అంబాసిడర్, గ్రీన్ గార్డులు మొత్తం 92మందికి థీమ్ 5 పచ్చదనం, పరిశుభ్రత కలిగిన గ్రామంపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిరోజు చెత్త సేకరణ సంపద కేంద్ర వద్ద తీసుకొనే చర్యలు స్వచ్ఛ రథం పలు అంశాలపై వారికి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.కృష్ణకుమారి పాల్గొని గ్రామ పంచాయతీలో పారిశుధ్యం నిర్వహణ తదితర అంశాలపై వారికి సూచనలు ఇచ్చారు.

డాడ్జిబాల్‌లో ఎస్ఎస్ఎన్ విద్యార్థికి రజతం


ఎల్.యుగంధర్

నరసరావుపేట టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సబ్ జూనియర్ డాడ్జిబాల్ చాంపియన్‌షిప్‌లో ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థి ఎల్.యుగంధర్ బాపట్ల జట్టుకు ప్రాతినిధ్యం వహించి రజిత పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ సుధీర్ గురువారం తెలిపారు. ఈ నెల 8, 9 తేదీలలో బాపట్ల జిల్లా డాడ్జిబాల్ చాంపియన్‌షిప్ పోటీలు చిలుమూరులో జరిగాయన్నారు. రజిత పతకం సాధించిన ఎల్.యుగంధర్‌ను కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్త, జాయింట్ సెక్రటరీ ఊటుకూరి వెంకటప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాససాయి, పీడీ డాక్టర్ వై.మధుసూదనరావు అభినందించారు.

ఎంఏఎంలో సీపీఆర్‌పై అవగాహన

నరసరావుపేట టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సీపీఆర్ తెలుసుకోవడం అంటే ఒక ప్రాణాన్ని కాపాడే శక్తి కలిగి ఉండటమేనని డాక్టర్ శాఖమూరి బాజీబాబు అన్నారు. గురువారం ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో సీపీఆర్‌పై ఎన్ఎస్ఎస్ యూనిట్, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శాఖమూరి బాజీబాబు సీపీఆర్ పద్ధతులను ప్రాక్టికల్ డెమో ద్వారా విద్యార్థులకు చూపించారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజింగ్ మెంబర్ డాక్టర్ స్రుజనా ప్రత్యేక అతిథిగా హాజరై సీపీఆర్ శిక్షణ ప్రతి ఒక్కరికి అవసరం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు, చైర్మన్ శేషగిరిరావు, డాక్టర్ రజిని, శాలేమ్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

భ్రమర వెంచర్‌లో మౌలిక వసతుల కొరత

వినుకొండ టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం రోడ్డులోని భ్రమర వెంచర్‌లో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భ్రమర వెంచర్‌లో 135 నివాస గృహాల్లో 60 కుటుంబాలు స్థానికంగా నివాసం ఉంటున్నారు. నెల రోజుల క్రితం వీదిలైట్లతో పాటు గుండ్లకమ్మ నుంచి తాగునీటి సరఫరా చీకటీగలపాలెం పంచాయతీ అధికారులు నిలిపివేయడంతో నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భ్రమర యాజమాన్యంతో పాటు పంచాయతీ అధికారులు స్పందించి వీదిలైట్లు, తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఉపాధి శ్రామికులు ఈకేవైసీ చేయించుకోవాలి: ఏపీఎం

నరసరావుపేట రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఏపీఎం కోటేశ్వరరావు తెలిపారు. నరసరావుపేట మండలంలోని 26 గ్రామ పంచాయతీ పరిధిలో జాబ్‌కార్డు కలిగిన 21వేల మంది తమ కార్డులను ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈకెవైసీ చేయించుకున్న వారికి మాత్రమే పనికల్పించడం జరుగుతుందన్నారు.

ముగిసిన క్లీన్, గ్రీన్ గ్రామాల శిక్షణ కార్యక్రమం

రొంపిచర్ల, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రొంపిచర్ల మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజుల నుంచి జరుగుతున్న క్లీన్ అండ్ గ్రీన్ గ్రామాల శిక్షణ కార్యక్రమాలు గురువారంతో ముగిసింది. ఇన్‌చార్జ్ ఈవోపీఆర్డీ మస్తాన్‌వలి ఈ శిక్షణను ఇచ్చారు. డ్వాక్రా సంఘాల వీవోఏలు, మహిళలు ఈ శిక్షణకు హాజరయ్యారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేవిధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

రాష్ట్రానికి గూగుల్‌తో ఎటువంటి ఉపయోగం లేదు

● వైసీపీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం తెచ్చిన గూగుల్ డేటా సెంటర్‌తో ఈ రాష్ట్రంలో నిరుద్యోగులకు, రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని వైసీపీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పట్టణంలోని గుంటూరు రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేవలం 200 ఉద్యోగాల కోసం 22వేల కోట్ల రాయితీ ఇవ్వటం అన్యాయం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ తీసుకొచ్చామని కూటమి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని అసలు ఈ డేటా సెంటర్ అదానీ గ్రూప్, ఎయిర్‌టెల్ కేబుల్స్, గూగుల్ కలిపి స్థాపించాయన్నారు. గడచిన ఐదేళ్లగా 14కోట్ల రూపాయలతో టిడ్కో మౌలిక సదుపాయాలైన తాగునీరు, విద్యుత్, సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో మౌలిక సదుపాయాలు కల్పించి 600మంది లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేయడం జరిగిందన్నారు.


ప్రత్తిపాటి శరత్ బాబు జన్మదిన వేడుకలలో పాల్గొన్న టీడీపీ నాయకులు

ఘనంగా ప్రత్తిపాటి శరత్‌బాబు జన్మదినం

చిలకలూరిపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తనయుడు ప్రత్తిపాటి శరత్‌బాబు జన్మదిన వేడుకలను టీడీపీ, తెలుగు యువత, ఐటీడీపీ శ్రేణులు నియోజకవర్గవ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే స్థానిక క్యాంపు కార్యాలయంలో జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వృద్ధ, అనాథ ఆశ్రమాలలో అన్నదానం చేశారు. అన్న క్యాంటీన్‌లలో టోకెన్లు కొని పేదలకు అన్నదానం చేశారు. తండ్రికితగ్గ తనయుడిగా శరత్‌బాబు ప్రజాసేవలో రాణిస్తూ, వినూత్న ఆలోచనలతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రత్తిపాటి పుల్లారావును నేరుగా ఎదుర్కొనే ధైర్యంలేక నాటి పాలకులు శరత్‌బాబుని వ్యక్తిగతంగా టార్గెట్‌చేసి, తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టిందన్నారు. సాయంత్రం చిలకలూరిపేట మండల టీడీపీ నాయకులు వేరుగా శరత్‌బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాలలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్, గంగా శ్రీనివాసరావు, గట్టినేని విజయ్ సాయి, షేక్ కరీముల్లా, షేక్ రఫాని, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, మారెళ్ల అప్పారావు, పిల్లి కోటి పాల్గొన్నారు.

జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ప్రత్తిపాటి

చిలకలూరిపేట, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి): తెలంగాణాలోని గద్వాల జిల్లా అలంపురంలో ఉన్న శక్తి పీఠంలో జోగులాంబ అమ్మవారిని, శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాంప్రసాద్‌తో కలిసి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

● మాజీమంత్రి విడదల రజిని


సంతకాలు సేకరిస్తున్న మాజీ మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని మాజీ మంత్రి విడదల రజిని గురువారం పిలుపునిచ్చారు. పట్టణంలోని 10వ వార్డులో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మవద్దని వార్డులో ఇంటింటికి వెళ్ళి ప్రజలనుంచి సంతకాల సేకరణ కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు, కార్పొరేట్ సంస్థలకు అమ్మేందుకు చంద్రబాబునాయుడు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఎంతో ఆలోచన చేసి ఏర్పాటుచేసిన ఈ వైద్య కళాశాలలను పీపీపీ విధానం పేరుతో ప్రైవేట్ పరంచేసే చర్యలను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు షేక్ దరియావలి, పార్టీ నాయకులు కందుల శ్రీకాంత్, సయ్యద్ జమీర్, షేక్ హమద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు డైరీలు పంపిణీ

బొల్లాపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుమ్మనంపాడు జడ్పీ హైస్కూల్‌లోని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులకు గురువారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో డైరీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఆర్.అజయ్ కుమార్, జిలానీ, నాగేశ్వరరావు, జీ నాగేంద్రుడు, సీహెచ్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

మేకల చిన్నబాయి S/o. గురవయ్య, అను నేను ది. **04-10-2025**న వినుకొండ నుండి ఈపూరుకు ఆటోలో వెళ్ళటం జరిగింది. ఇంటికి వెళ్ళిన తర్వాత నాతో ఉన్న కవర్ దానిలో ఉన్న మా తాలూకు వినుకొండ SRO లో రిజిస్టర్ అయిన ద.నెం. **2861/2012** గల ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. మేము ఎంత వెతికిన దొరకలేదు. దొరికినవారు దయ చేసి ఈ క్రింది అడ్రస్‌లో సంప్రదించి ఇవ్వగలరు.

మేకల చిన్నబాయి,
D.No. 3-18. అగ్నిగుండాల, ఈపూరు (మం),
పల్నాడు జిల్లా. Cell : 6303531603

